
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

3



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

సోమవారం 27 జనవరి 2025

అక్షరమే అండగా..

పరిష్కారమే అజెండాగా!!

- మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం
- ప్రజల తరపున మరో ఉద్యమానికి నేటి నుంచి శ్రీకారం

ప్రజల పక్షం నిలబడటం.. పత్రికల ధర్మం. ఆ ధర్మానికి కట్టుబడిన ఆంధ్రజ్యోతి ఆవిర్భావం నుంచి ప్రజల పక్షాన నిలబడి అక్షర సమరం సాగిస్తూనే ఉంది. ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా మారిన అవినీతి అక్రమాలపై నిరంతరం యుద్ధం చేస్తూనే సాధారణ సమస్యలపైనా గళం విప్పుతోంది. 'మా అక్షరం- మీ ఆయుధం' అనే నినాదంతో ప్రజలకు అండగా నిలబడుతోంది. సమాజ ఉనికికి ప్రమాదకరంగా మారిన అరాచక శక్తులను అక్షర కణాలతో కడిగేస్తూనే ఉంది.



అభాగ్యులు, అశక్తులకు అండగా ప్రభుత్వాలు, పాలకులపై పోరాటం సాగిస్తూనే ఉంది. రెండు దశాబ్దాలకుపైగా అలుపెరుగని అక్షర యుద్ధం చేస్తున్న ఆంధ్రజ్యోతి తాజాగా మరోసారి ప్రజల మేలు కోసం నడుం బిగించింది. మౌలిక సదుపాయాలు మృగ్యమైన ప్రాంతాల బాగు కోసం తన వంతు ప్రయత్నాలను మొదలు పెట్టింది. ఆంధ్రజ్యోతి అంబుల పొదిలోని అలుపు, బెరుకు ఎరుగని అక్షర శరాలు, ఈసారి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరీక్షించే ప్రజల గొంతుకలై ప్రతిధ్వనించడానికి సిద్ధమయ్యాయి. కనీస సదుపాయాలు లేక అవస్థలు ఎదుతున్న ప్రజల మూగ వేదనను అక్షర రూపంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారమే అజెండాగా పోరాడనుంది. అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా... అనే నినాదంతో నడిచే ఈ యజ్ఞానికి సోమవారం అంకురార్పణ జరగనుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సౌత్ మోపూరు నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ప్రజల బాగు కోసం మొదలైన ఈ కార్యక్రమం నిరవధికంగా కొనసాగనున్నది. తొలిరోజున ప్రాంతాల మౌలిక సమస్యలను ప్రత్యేక కథనాలు ప్రచురించడం, ఆ మరుసటి రోజు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆ గ్రామంలో చర్చావేదిక ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం ఈ కార్యక్రమ ఉద్దేశం. సమస్యల పట్ల ప్రజల గొంతుకై.. పరిష్కారంలో ప్రజాప్రతినిధుల ప్రతిస్పందనై 'ఆంధ్రజ్యోతి' గొంతుక నిరంతరం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి నిత్యం పరితపిస్తూనే ఉంటుంది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

రీసర్వే సక్రమంగా

సాగేనా..?

- వైసీపీ పాలనలో భారీగా తప్పిదాలు
- రద్దు చేస్తామని, మళ్లీ ప్రారంభించిన కూటమి
- ఆందోళనలో అన్నదాతలు

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో చేపట్టిన భూరీసర్వేలో భారీగా తప్పిదాలు చోటుచేసుకు న్నాయి. దీంతో అనేకచోట్ల రీసర్వే వద్దన్నారు. అయినా పాలకులు, అధికారులు బలవంతంగా భూ రీసర్వే చేపట్టారు. వ్యత్యాసాలతోనే జాయింట్ ఖాతా నంబర్లు, ఎల్‌పీ నంబర్లతో భూహక్కు పుస్తకాలను రైతులకు ఇచ్చి, అలాగే వెబ్‌ల్యాండ్‌లోనూ నమోదు చేశారు. రీసర్వే వల్ల భూముల విస్తీర్ణంలో వచ్చిన తప్పులను సరి చేసుకునేందుకు రైతులు ఇప్పటికీ తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతు



న్నారు. అయితే రీసర్వే రద్దు చేసి పాత పద్ధతినే అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం రీసర్వేను రద్దు చేయకపోగా, మళ్లీ పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి భూముల రీసర్వే చేపట్టింది. దీంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది.

జిల్లాలో 37 గ్రామాల్లో రీసర్వే

కూటమి ప్రభుత్వం ఈనెల 20 నుంచి మండలానికి ఒక్కటిచొప్పున జిల్లా వ్యాప్తంగా 37 మండలాల్లో 37 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి రీసర్వేను ప్రారంభించింది. ఇందులో భాగంగా సంగం మండలం కొరిమెర్ల కండ్రిక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసింది. ఈ గ్రామంలో కేవలం 150 నుంచి 200 వందల ఎకరాల విస్తీర్ణమే ఉంటుంది. అతి చిన్నగ్రామం. ఈ గ్రామంలో జిల్లాలో మోడల్ గ్రామంగా ఎంపిక చేసి రీసర్వే చేపట్టారు. అప్పట్లో సర్వే చేశారుగానీ భూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. కానీ వైసీపీ ప్రభుత్వం రీసర్వే చేపట్టాక మండలంలో మొదటగా జంగాలకండ్రికలో రీసర్వే చేశారు. అనంతరం మక్తాపురం, అన్నారెడ్డిపాళెం, చెన్నవరపాడు రీసర్వే చేపట్టి రికార్డులను నవీకరించారు. వాటి తరువాత కొరిమెర్ల, తరుణవాయి గ్రామాల్లో రీసర్వే జరుగుతున్నప్పుడే ఎన్నికల రావడంతో రీసర్వేను నిలిపివేశారు. అయితే మొదటగా జరిగిన రీసర్వే గ్రామాల్లో భూముల వివరాలు ఆన్‌లైన్ నమోదు తరువాత అనేక తప్పులు బయట పడ్డాయి. విస్తీర్ణంలో వ్యత్యాలు చోటుచేసుకున్నాయి. వాటిని సరిదిద్దేందుకు స్థానిక తహసీల్దారుల పరిధిలో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా జరుగుతున్న ఈ రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎల్‌పీ నంబర్లు ఇవ్వకుండా సర్వే చేయాలి



వైసీపీ హయాంలో రీసర్వే చేయగా రైతుల విస్తీర్ణంలో ఎక్కువ, తక్కువలు వచ్చాయి. దీంతో రైతుల మధ్య గొడవలు జరిగాయి. జాయింట్ ఖాతా కింద ఇచ్చిన ఎల్‌పీ నంబర్లతో రైతులకు బ్యాంకుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎల్‌పీ నంబర్లు ఇవ్వకుండా రైతు వారీగా రీసర్వే చేసి విస్తీర్ణంలో తప్పులు లేకుండా చూడాలి.

- దొరబాబు, రైతు, కొరిమెర్ల

రద్దు చేస్తామని.. ప్రారంభమా..?



వైసీపీ పాలనలో చేసిన రీసర్వే వల్ల భూముల కొలతల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయి. దీంతో చాలా గ్రామాల్లో రైతుల మధ్య గొడవలు వచ్చాయి.బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. రీసర్వే రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు చెప్పారు. అయితే ఇప్పుడు పైలెట్ రీసర్వే పేరుతో ప్రారంభించడం ఏమిటీ ?. వెంటనే కూటమి ప్రభుత్వం రీసర్వేపై పునరాలోచించాలి.

- కే ప్రసాదు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్









ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన స్త్రీశిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ శకటాలు



నెల్లూరు : పోలీసు కవాతు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన జేసీ కార్తీక్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు





వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వర్ణాంధ్ర విజన్ సాధనకు

అకుంఠిత దీక్షతో...

మానవ వనరుల అభివృద్ధికి కృషి • గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఆనంద్



ప్రసంగిస్తున్న కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, జనవరి26(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర విజన్‌లోని పేదరిక నిర్మూలన, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి.. తదితర పది సూత్రాల అమలుకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. 76వ గణతంత్రదినం సందర్భంగా ఆదివారం నెల్లూరు పోలీస్ పరేడ్ మైదానంలో వైభవంగా జరిగిన వేడుకల్లో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తిక్ జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. స్వర్ణాంధ్ర విజన్‌లో భాగమైన పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం గల మానవ వనరుల అభివృద్ధి, తదితరాలకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. పీఎం వికాస్ పథకం కింద అర్హులైన 1,67,240 మంది రైతు కుటుంబాలకు రూ. 6వేల చొప్పున రూ. 66.75 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 561 రైతు సేవా కేంద్రాల ద్వారా 19,210 నాణ్యమైన వరి, వేరుశనగ, పెసర వినుము, విత్తనాలను సుమారు రూ.6.78 కోట్ల సబ్సిడీని రైతులకు అందించామన్నారు. నీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికల ద్వారా 4,048 మంది టీసీలు, డీసీలు, పీసీలుగా ఎన్నికయ్యారన్నారు. వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాకు సబ్సిడీ కింద 397.62 కోట్లు చెల్లించామని వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1.72లక్షల మంది విద్యార్థులకు రూ.45.40 కోట్లతో ఎనిమిది రకాల వస్తువులను కిట్ రూపంలో అందించామని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన బడి పథకం కింద 1.52లక్షల మంది విద్యార్థులకు రూ. 34.54 కోట్లతో పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఈనెల 4 నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. భూముల రీసర్వే తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు., కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి వందరోజుల్లో 51150 గృహాలు పూర్తి చేశామన్నారు. మిషన్ పార్ట్ హోల్ ఫ్రీ పథకం కింద 770 కిలోమీటర్ల రోడ్లను మరమ్మతులు చేస్తున్నామని, ఇప్పటికి 280 కిలోమీటర్ల రహదారులు పూర్తయ్యాయని వివరించారు. జలజీవన్ మిషన్ కింద 200 పనులను రూ. 57.82 కోట్లతో చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు





నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు కనుల పండువగా జరిగాయి. మైదానంలో ఎటుచూసినా త్రివర్ణ పతాక స్ఫూర్తిని నింపేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటుతూ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. పరేడ్ మైదానానికి తొలుత జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్ విచ్చేశారు. జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

• జిల్లా ప్రగతిని చాటిన శకటాలు



మూడోస్థానం పొందిన పశుసంవర్ధకశాఖ శకటం

జిల్లాలోని ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకా లను వివరిస్తూ శకటాలను ప్రదర్శించాయి. ఒకదాని కొకటి పోటీపడుతూ అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనలో ప్రథమ స్థానాన్ని మహిళా స్త్రీశిశు సంక్షేమ శాఖ, ద్వితీయ స్థానాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తృతీయ స్థానాన్ని పశు సంవర్ధకశాఖ పొందాయి. ఈ ప్రదర్శనలో జలవనరులశాఖ, విద్యా, వైద్య శాఖలు, గృహ నిర్మాణ శాఖ, అగ్నిమాపకదళశాఖ, నగర పాలక సంస్థ తమ శకటాలను ప్రదర్శించి ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నాయి.

• ఆకట్టుకున్న స్టాళ్లు

ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ, పౌరసరఫరాలశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, సూర్యఘర్ (విద్యుత్‌శాఖ), సమీకృత గిరిజనాభివృద్ధి శాఖలు తమ పథకాలు, వాటి సమాచారంతో ఏర్పాటు చేసిన స్టాళ్లు విశేషంగా ఆకట్టుకున్నాయి.

• అలరించిన నృత్య ప్రదర్శనలు

వందేమాతరం, పాడుదమా స్వేచ్ఛా గీతం.. జైభారత్.. జైజై భారత్... అంటూ దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, వేసిన పిరమిడ్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ నృత్య ప్రదర్శనలను కోవూరు జడ్పీ బాలి కోన్నత పాఠశాల విద్యార్థినులు, బుజబుజనెల్లూరు శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్, ముత్తుకూరు అంబేద్కర్ గురుకుల విద్యాలయం, ఓవెల్ మోడ్రన్ ఇంగ్లీషు మీడియం స్కూల్, కావలి ఏపీ గిరిజన గురుకుల పాఠశాల, గొలగమూడి ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థినులు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ కృష్ణకాంత్, నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





ఆకర్షణగా నిలిచిన పుంగనూరు ఆవు



స్టాల్‌ను సందర్శించి, వివరాలు అడుగుతున్న కలెక్టర్



పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్



కలెక్టర్ ఆనంద్ నుంచి అవార్డు అందుకుంటున్న ఎం. సూర్యతేజ, పీ సత్యవాణి, బీ గంగా భవాని



ఎన్ఎస్ అనూష, శీనానాయక్, విజయకుమార్, సీహెచ్ శ్రీరాములు



మునిరాజ, జీ శ్రీనివాసరావు, పీ శ్రీధర్, ఏ శ్రీనివాసరావు



ఎస్ చంద్రమోహన్, సీహెచ్ చంద్రమౌళి, ఏ సురేంద్రబాబు, జీ రాజేశ్వరరావు



కే వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డాక్టర్ షేక్ మస్తాన్‌బాషా, డాక్టర్ జీ శోభారాణి



ఓ నందన్, కే హిమబిందు, రామ్‌మోహన్‌రావు, జీ నవన్‌కుమార్



వీ రంగారావు, వై శ్రీచందన, ఎస్‌కే ఎండీ రఫీ, బీ లక్ష్మీబాయి



సత్యక్రాంతి, ఐ విజయరాణి, వీ అంకయ్య, జీ వెంకటరమణ



కే రవికుమార్, కోటంగిని కోటయ్య, కండికట్టు సుకుమార్, జీ మధు



లక్ష్మీప్రసన్న, కేవీ సురేష్‌బాబు, ఏ భానుప్రకాష్, షేక్ అబ్దుల్ ఖాదర్



పీ చాణిక్య, పీవీఎస్ క్రిష్ణచైతన్య, సిహెచ్ కోటారెడ్డి, కే విశ్వనాథరెడ్డి



ఎన్ వీరమ్మ, ఈ మధుసూదన్, పీ నాగమణి, కే కవిత



నుడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ కోటంరెడ్డి, వైస్ చైర్మన్ సూర్యతేజ



కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న జేసీ కార్తీక్

'ఘన'తంత్రం!

● రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లావ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కేంద్రం మొదలు గ్రామస్థాయి వరకు దేశభక్తి ఉప్పొంగింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పలువురు తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. నగరంలోని పోలీస్ కవాతు మైదానంలో కలెక్టర్ ఆనంద్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్పీ కృష్ణకాంత్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి శాంతి కపోతాలు, బెలూన్లను ఎగురవేశారు. పోలీసుల ధైర్య సాహసాలు, ఫైర్ సిబ్బంది విన్యాసాలు, విద్యార్థుల ఆటపాటలతో మైదానం కళకళలాడింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

- ఆంధ్రజ్యోతి బృందం



నెల్లూరు : నారాయణ స్కూలులో భారీ త్రివర్ణ పతాకంతో..

స్వచ్ఛత వైపు అడుగులు వేద్దాం

● నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు (జడ్పీ) : రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. నుడా కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరించిన కోటంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు విజన్‌లో భాగస్వామ్యం కావాలన్నారు. నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో విద్యారమ ఆధ్వరంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ దేశానికి క్రమబద్ధమైన, అర్థవంతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించారని వివరించారు. అనంతరం ఏవో కొండయ్య జడ్పీ తరపున ఉత్తమ ప్రశంసాపత్రం అందుకోవడంతో ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● నెల్లూరు (హరనాథపురం) : కలెక్టరేట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి జేసీ కార్తీక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జేసీ, 100 అడుగుల స్తూపం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు జేసీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఉదయభాస్కర్, కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప పాల్గొన్నారు.

● నెల్లూరు (క్రైం) : పోలీసు క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అధికారులకు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల్లో గణతంత్ర వేడుకలకు నిర్వహించారు.

● నెల్లూరు(లీగల్) : జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి సి.యామిని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు ఎల్.తేజోవతి, కే.శ్రీనివాసరావు, ఎన్.సరస్వతి, కే.వెంకట నాగపవన్, జీ.గీత, ఐ.కరుణకుమార్ ఎస్.శ్రీనివాస్, న్యాయాధికారి ఎన్.లావణ్య, పాలమంగళం వినోద్, భరద్వాజ్, ఎల్.శారదారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్ర శేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.సుం దరయ్య యాదవ్ సంయుక్తంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసి యేషన్ నాయకులు వర ప్రసాద్, ధన్ పాల్ రమేష్, స్వర్ణ ప్రసాద్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా న్యాయాధికా రులు, న్యాయవాదులు శాంతి కపోతాలను ఎగుర వేశారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన భవనంలో కొత్త లైబ్రరీని న్యాయవాదులు ప్రారంభించారు.



పావురాలను ఎగరువేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి యామిని, ఇతర న్యాయాధికారులు

● నెల్లూరు(సిటీ) : ప్రపంచంలోనే మన రాజ్యాంగం ప్రత్యేకమైందని ఎన్ఎంసీ మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ అన్నారు. గణతంత్ర వేడుకలను ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. కాగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ కమిషనర్ సూర్యతేజకు కలెక్టర్ ఆనంద్ ప్రశంసాపత్రం అందచేశారు. ఆయనతో పాటు ఏడీసీ నందన్, ఎస్ఈ రామ్మోహన్‌రావు సీపీ హిమబిందు, పీఆర్వో కృష్ణారావు, డీపీవో జే నవీన్‌కుమార్, స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, ఫొటోగ్రాఫర్ మధుసూదన్, పారిశుధ్య కార్మికురాలు వీరమ్మ కూడా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



కలువాయి : రాజుపాళెం పరమానంద ఆశ్రమంలో వేద పాఠశాల విద్యార్థులు



వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో..



జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తదితరులు

ఆలయాల్లో గణతంత్ర వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ఆలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లోక సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో త్రివర్ణ పతాకం ఎగురవేసి, జాతీయగీతం ఆలపించారు. రంగనాయకుల పేటలోని జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ కార్యాలయంలో సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి కార్యాలయ సిబ్బంది పతాక ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకులు, సిబ్బంది, సహాయ కమిషనర్, ఈవో కె.జనార్దన్‌రెడ్డి త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేశారు. గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. అనంతరం పతాకావిష్కరణ, జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో వీ.గిరికృష్ణ, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. మూలస్థానేశ్వరాలయంలో పతాక వందనం జరిగింది. సహాయ కమిషనర్ జే శ్రీనివాస రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజరాజేశ్వరి ఆలయంలో..



ఇందుకూరుపేట : పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో...



నెల్లూరు : దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు

ఒక్క ఫొటోతో చీడపీడలకు చెక్!

● ప్రత్యేక యాప్‌ను రూపొందించిన కేంద్రం

● పంటల సస్యరక్షణకు నిపుణుల సలహాలు, సూచనలు

పొదలకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విపత్తులకు తోడు చీడపీడలు అన్నదాతలను ఏటా ఇబ్బంది పెడుతున్నాయి. చీడపీడలను సకాలంలో గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో క్షణాల్లోనే సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులకు చేరువయ్యేలా చొరవ తీసుకుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందుబాటులోకి తెస్తోంది. ఫొటో తీసి పంపిస్తే చాలు క్షణాల్లో సస్యరక్షణ చర్యలను నిపుణులు తెలియజేస్తారు.

● రైతులకు కొత్త యాప్

జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ మొబైల్ యాప్‌ను నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పీఎస్ఎస్) పేరుతో సిద్ధం చేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజీ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో దీనిని రూపకల్పన చేశారు. రైతులకు అవగాహన కల్పించే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. వ్యవసాయ శాఖ ఉద్యోగులకు దీనిపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మార్గదర్శకాలు చేశారు.

● 12 ప్రధాన పంటలకు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్‌లెర్నింగ్ సహాయంతో రైతులకు తక్షణమే శాస్త్రీయ పద్ధతిలో సలహా, సేవలు అందించేందుకు ఫొటో రిపోజిటరీ సేవలను జిల్లాలో వినియోగించనున్నారు. రాష్ట్రంలో క్రాప్ లైఫ్, సిస్టమ్ యాప్‌లో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, మినుము, పెసర, శనగ, పత్తి, చెరుకు, వేరుశనగ, ఎర్రశనగ, ఎండుమిరప, పసుపు వంటి పంటలను నమోదు చేస్తారు. వివిధ పంటల దశలు, తెగుళ్ల, చీడపురుగులు వాటి ద్వారా నాశనం చేయబడిన మొక్క భాగాల ఫొటోలు తీసేందుకు వీలు కల్పించారు. ఈ పంట నమోదు చేస్తున్న అందరికీ సస్యరక్షణ చర్యలను పొందే అవకాశం ఇచ్చారు.

● సేవలు, ప్రయోజనాలివీ...

యాప్‌లో రైతు పేరు, ఫోన్ నెంబరు, గ్రామం, పంట, పంటకాలం, దశ, చీడపీడల రకం, ప్రదేశం తదితర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు పంటల సమాచారం. సస్యరక్షణ సలహాలు పొందవచ్చు. పంట పేరు నమోదు చేస్తే ఏ పురుగు సోకింది? తెగుల్లు ఉన్నాయా? లక్షణాలు ఎలా ఉంటాయి? నివారణ చర్యలు ఏం చేపట్టాలో సమగ్ర సమాచారం రైతుకు క్షణాల్లో వస్తుంది. దీని ద్వారా సమయం, ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచే అవకాశం ఉంటుంది.

స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు

స్మార్ట్ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని వినియోగిస్తే త్వరితగతిన చీడపీడలను గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే పొదలకూరు, మనుబోలు, రాపూరు, చేజర్ల, కలువాయిలో ఆయా రైతు సేవా కేంద్రాలకు వచ్చే రైతులకు ఈ యాప్ గురించి వివరించి, వారి చేత యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాము. వారికి అవగాహన కూడా కల్పించాము.

- శివనాయక్, ఏడీఏ, పొదలకూరు వ్యవసాయ శాఖ



నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పీఎస్ఎస్) మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న రైతులు



నర్తకీ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేస్తున్న సంధ్య, టీడీపీ నాయకులు

బాలకృష్ణకు పద్మభూషణ్ తెలుగుజాతికి గర్వకారణం

- కోటంరెడ్డి సంధ్య వెల్లడి
- ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసిన టీడీపీ నేతలు

నెల్లూరు (వైద్యం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం యావత్ తెలుగుజాతికి గర్వకారణమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్య వెల్లడించారు. ఆదివారం నగరంలోని నర్తకి సెంటర్‌లో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భారీగా బాణాసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సంధ్య మాట్లాడుతూ బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానంలో ఎన్నో అద్భుత విజయాలు, పురస్కారాలు అందుకున్నారని అన్నారు. రాజకీయ సేవా రంగంలోనూ మకుటం లేని మహారాజుగా బాలయ్య వెలుగొందుతున్నారని కొనియాడారు. అలాంటి వ్యక్తికి పద్మభూషణ్ అవార్డు ప్రకటించటంపై కేంద్రానికి కృతజ్ఞ తలు తెలిపారు. దివంగత ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు, బాలయ్యబాబు సేన వ్యవస్థాపకుడు ఎద్దల రవి మాట్లాడుతూ 14 ఏళ్ల వయసులోనే సినీ ఇండస్ట్రీకి వచ్చిన బాలకృష్ణ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారన్నారు. అమ్మకోసం బసవతారకం కేన్సర్ ఆసుపత్రిని నిర్మించి ఎందరికో ప్రాణదాతగా నిలిచారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కువ్వారపు బాలాజీ, మామి డాల మధు, పిట్టి సత్యనారాయణ, జహీర్, జానకీ శ్రీనివాసులు నాయుడు, తంబి సుజన్ కుమార్, నాగేంద్ర, పెంచలనాయుడు, మహేంద్రరెడ్డి, ఆకుల హనుమంతురావు, పసుపులేటి మల్లికార్జున, మెయినుద్దీన్, మహేంద్రరెడ్డి, నవీన్, పెంచలయ్య, ఎస్కే ఫ్యాన్స్ బాషా, నందు పాల్గొన్నారు.



విన్నర్ జట్టుకు కప్పును అందజేస్తున్న మునికృష్ణ

జిల్లాస్థాయి క్రికెట్ పోటీల విజేత కాకుపల్లి

తోటపల్లిగూడూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండపం పంచాయతీలో మండపం క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఆదివారం జరిగిన ఫైనల్ లో విన్నర్‌గా కాకుపల్లి, రన్నర్‌గా మండపం జట్లు నిలిచాయి. విజేతగా నిలిచిన జట్టుకు మండపం టీడీపీ సీనియర్ నాయకులు తాంద్ర మునికృష్ణ కప్పును, రూ.20,116, రన్నర్‌కు రూ.10,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్ద శ్రీహరి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

యువతులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి వైద్యురాలు లక్ష్మి

నెల్లూరు(విద్య), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : యువతులు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ టీ.లక్ష్మీ అన్నారు. నగరంలోని శాంతినగర్ బాబూ జగజ్జీవన్‌రామ్ ప్రాంగణంలో బాలికల సంక్షేమ హాస్టల్‌లో సత్యాస్ బ్లూ థింకింగ్ ఈక్విటబుల్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జ్ఞానోదయ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కేన్సర్‌పై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం పలు ఆరోగ్య విషయాలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ప్రతినిధి సాయిశ్రద్ధా, సొసైటీ చైర్‌పర్సన్ వై.బృంద, కార్యదర్శి పాకాల శ్రీకాంత్, కోశాధికారి శ్రీహిత, సభ్యులు సీహెచ్.ఉమారాణి, జేకే.రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ కాయిన్ ఎక్స్‌పో

నెల్లూరు(విద్య), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పార్థసారధి నగర్‌లో ఉన్న సద్గురు సిల్వర్ ఓక్స్ పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాయిన్ ఎక్స్‌పో ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆర్ఐవో డాక్టర్ ఏ.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్కృతిని, చరిత్రను తెలియచేసేలా పెద్ద ఎత్తున కాయిన్ ఎక్స్‌పో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఇలాంటి ఉపయుక్తమైన కార్యక్రమాలను మున్ముందు మరిన్ని నిర్వహించాలని తెలిపారు. అనంతరం శ్రీధర్ అకాడమీ అధినేత సుధీర్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షణ్ముఖాచారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

14 మద్యం సీసాల స్వాధీనం

ఉదయగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మర్రిపాడు మండలం చినమాచనూరులో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న కె.మల్లెంకొండయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ టీ లక్ష్మణస్వామి ఆదివారం తెలిపారు. 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం విక్రయాలపై దాడులు

నెల్లూరు(క్రైం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అనధికార మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు-1 అధికారులు ఆదివారం దాడులు చేశారు. కోడూరుపాడు సమీపంలోని కల్లీకాలనీ బస్‌స్టాప్ వద్ద అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న కోడూరుపాడుకు చెందిన కె ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి అతని నుంచి 10 క్వార్టర్‌ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ ప్రభాకర్‌రావు, కానిస్టేబుల్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

రాయితో వ్యక్తిపై దాడి

కావలి రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక వైకుంఠపురం మద్యం దుకాణం వద్ద శనివారం అర్ధరాత్రి రాయితో జరిగిన దాడిలో ఇందిరమ్మ కాలనీకి చెందిన శ్రీరాం శివయ్య గాయపడ్డారు. అతను స్నేహితుడు శ్రీనివాసులుతో కలసి మద్యం సేవించేందుకు వైకుంఠపురంకు వెళ్లాడు. ఈ సమయంలో మద్యం తాగేందుకు వచ్చిన శ్రీహరి వారితో గొడవకు దిగి దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఓటువేయరని చౌదరిపాలెం విలీనం

- వైసీపీ పాలకుల నిర్వాకం
- వ్యతిరేకించి కోర్టును ఆశ్రయించిన గ్రామస్థులు
- ఎన్నికలు లేకపోవడంతో మున్సిపాలిటీకి నిధుల నిలిపివేత
- పట్టణంలో కుంటుపడుతున్న అభివృద్ధి

కావలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్నట్లుగా కావలి మున్సిపల్ ఎన్నికలు జరుగనందుకు ప్రతి ఏడాది రావాల్సి రూ.4కోట్ల 15వ ఆర్థికసంఘం నిధులు కావలి మున్సిపాలిటీకి నిలిచిపోయి అభివృద్ధి కుంటుపడుతోంది. అలాగే పంచాయతీగా ఉన్న చౌదరిపాలెంను మున్సిపాలిటీలో విలీనం చేయటంతో వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే గ్రామంలో ఉపాధి పనులు జరగడం లేదు. కూటమి ప్రభుత్వంలో ఉపాధిహామీ కింద ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నా చౌదరిపాలెంకు వాటికి నోచుకోవడం లేదు.

వైసీపీ పాలకుల దుర్మార్గపు ఆలోచన

గ్రామస్థులంతా టీడీపీ అభిమానులుగా ఉన్నారని స్వతంత్ర నిర్ణయాలను గండి కొట్టేందుకు వైసీపీ పాలకులు దుర్మార్గంగా ఆలోచించారు. వారికి వ్యతిరేకంగా బలవంతంగా మున్సిపాలిటీలో గ్రామాన్ని విలీనం చేశారు. వాస్తవానికి పూర్తిగా వ్యవసాయం ఆధారపడి పట్టణానికి 9కి.మీ దూరంలో ఉన్న చౌదరిపాలెంను ఇలా చేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతటితో వదిలేయకుండా 500ఓట్లు ఉన్న గ్రామాన్ని ఒక వార్డులో కలిపితే ఆ వార్డులో టీడీపీ గెలుస్తోందన్న భావంతో దాన్ని పట్టణంలో ఒక నిబంధన లేకుండా ఆ ఓట్లను ఐదారు వార్డులకు చెల్లా చెదురుగా చీల్చారు. ఇపుడు ఎవరి ఓట్లు ఎక్కడున్నాయో తెలియకుండా చేశారు. దీంతో ఆగ్రహం చెందిన గ్రామస్థులు మా గ్రామాన్ని మున్సిపాలిటీ విలీనం చేయవద్దని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇచ్చి ఎన్నికలను ఆపేసింది.

ఏడాదిగా నిధుల కష్టాలు

ఈ సమస్యతో అధికారులు 15వ ఆర్థిక సంఘం నిధులు ఏడాది నుంచి మంజూరు చేయడం లేదు. ఈ ఏడాది కావలి మున్సిపాలిటీకి రావాల్సిన రూ.4 కోట్ల నిధులు ఆగిపోయాయి. మున్సిపల్ జనరల్ ఫండ్స్ కార్మికుల జీతభత్యాలు, మున్సిపల్ నిర్వహణకు మాత్రమే సరి పోతున్నాయి. కూటమి పాలకులు మున్సిపల్ ఎన్నికలు జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



చౌదరిపాలెం గ్రామ వ్యూ

పెన్షనర్లకు బకాయిలు చెల్లించాలి

- పింఛన్‌దారుల జిల్లా సంఘం డిమాండ్

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఉన్న బకాయిలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని పెన్షనర్స్ భవనంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎం గౌష్ గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. అనంతరం పెన్షనర్స్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి పెన్షనర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బీరం రాజేంద్రనాథ్‌రెడ్డి 2025 పాకెట్ డైరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్‌పీవీ ఎన్.మూర్తి, కోశాధికారి ఐ.హజరత్తయ్య, నాయకులు ఎం.పెంచలయ్య, పీఎస్. పరం బ్రహ్మం, డాక్టర్లు ఆర్.శ్రీహరి, ఎస్‌కె.ఖాసిం, కె.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ తబలిస్టు జనార్దన్ మృతి

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ తబలిస్టు, కళాకారుడు, విశ్రాంత హెడ్‌మాస్టర్ వడిగల మోహన్ జనార్దన్ ఆదివారం కొత్తూరు, రామకోటయ్యనగర్‌లోని తన స్వగృహంలో స్వర్గస్థులయ్యారు. ఆయన మృతికి విశాలాక్షి మాసపత్రిక ఎడిటర్ ఈత కోట సుబ్బారావు, టీడీపీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి దోర్నాల హరి బాబు, ఇతర కళాకారులు వేర్వేరు ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



వడిగల మోహన్ జనార్దన్ (ఫైల్)

నేటి నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు

- కరపత్రాలు ఆవిష్కరించిన సీపీఎం నేతలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

నెల్లూరు(వైద్యం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేట్ వద్ద ఉన్న రుద్రరాజు సత్యనారాయణరాజు కళా ప్రాంగణంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. జిల్లా సంస్కృతి సంప్రదాయాలతో పాటు ప్రజా సమస్యలను ప్రస్ఫుటించే నాటకాలను ప్రదర్శిస్తారన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర కళాకారులతో పాటు సినీ దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, తెలంగాణ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పాల్గొంటారని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు రెహనాబేగం, విజయ్‌కుమార్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవన విధానాన్ని మార్చే శక్తి యోగాతోనే సాధ్యం

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మన జీవన విధానాన్ని మార్చే శక్తి యోగాకే ఉందని, యోగా వ్యాయామమే కాకుండా చైతన్యాన్ని అందించే శక్తివంతమైన సాధనమని హరిద్వార్ పతంజలి యోగా సమితి చీఫ్ సెంట్రల్ ఇన్‌చార్జ్ స్వామి పరమార్థదేవ్ తెలిపారు. ఆదివారం కస్తూరిదేవి గార్డెన్స్‌లో భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన రెండో రోజుల ఉచిత సమీకృత యోగా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యోగాలో ఆధ్యాత్మిక, శారీరక, మానసిక లాభాలను వివరించారు. యోగా సాధనలో వివిధ ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులు, ధ్యానం చేసే విధానాలు వివరిస్తూ అభ్యాసకులతో చేయించారు. ఈ కార్యక్రమంలో గీతావైభవ్ ట్రస్ట్ నజీర్‌బాషా, రామచంద్ర మిషన్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకటకృష్ణ, పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ యోగాచార్య, పుట్టా శేషు, మారుతీ ప్రసాద్, డాక్టర్ పెంచలయ్య, విజయకుమార్‌రెడ్డి, రఘునాథరాజు, పద్మావతి పాల్గొన్నారు.



యోగాసనాలలో శిక్షణ ఇస్తున్న స్వామి పరమార్థదేవ్

ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఢీకొన్న మూడు వాహనాలు

- త్రుటిలో తప్పిన ప్రమాదం

కావలి రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఉదయగిరి రోడ్డులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం తెల్లవారుజామున ముందు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను క్రాస్ చేయబోయిన కారు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారు అదుపు తప్పి వెనుక వైపుకు తిరిగి మరలా లారీకి తగలటంతో రెండువైపులా కారు నుజ్జయ్యింది. ఈ సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు ఓపన్ కావటంతో అందులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వాటిని అక్కడి నుండి తొలగించారు.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

కంటైనర్ లారీని ఢీకొన్న ట్రాలీ లారీ..

బిట్రగుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కప్పరాళ్లతిప్ప జాతీయ రహదారి ఫ్లై ఓవర్‌పై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లూరు వైపు వెళుతున్న ట్రాలీ లారీ ముందు వెలుతున్న కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. వెనుక వస్తున్న ట్రాలీలారీ కారును తప్పించబోయి డివైడర్లపైకి దూసుకెళ్లింది. ఈ సమయంలో నెల్లూరు నుంచి కావలి వైపు వెళుతున్న కంటైనర్ లారీ బాడీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాలీలారీ క్యాబిన్ పూర్తిగా దెబ్బతిన్నది. ఎడమ వైపు కూర్చొని ఉన్న క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతన్ని 108లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ బోజ్యా తెలిపారు.



కంటైనర్ లారీని ఢీకొన్న ట్రాలీ లారీ

మద్దతు ధరకు కేంద్రం చట్టం చేయాలి

- నేషనల్ కో ఆపరేటీవ్ పాలసీని వెనక్కు తీసుకోవాలి
- సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు కేంద్రం మద్దతు ధరను పెంచి పార్లమెంటులో చట్టం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిరసాని కోటిరెడ్డి డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బోసుబొమ్మ నుంచి వీఆర్సీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కనీస మద్దతు ధరకు చట్టం చేసేందుకు కేంద్రం రాత పూర్వంగా హామీ ఇచ్చిందే తప్ప పార్ల మెంటులో చట్టం చేసేందుకు ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని, సహకార సంఘాలను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కో ఆపరేటీవ్ పాలసీని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం కల్పించడానికి డిజిటల్ అగ్రీమిషన్ విధానాన్ని కేంద్రం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి కేంద్రం పూనుకుందని ఆరోపించారు. రైతు, కార్మిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘాలు, కార్మిక సంఘాలు కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్, ఏఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు యానాదయ్య, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగపట్నం రమణయ్య, మూలె వెంగయ్య, జి.సునీత, ఏటూరు శ్రీనివాసులురెడ్డి, వీవీ.రమణయ్య, సుబ్బరాయుడు, జి.కృష్ణారెడ్డి, షానవాజ్, ఏవీఆర్.నాయుడు, శరవణన్, రాచపాలెం రఘు తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో 68.118 టీఎంసీల నిల్వ

అనంతసాగరం జనవరి 26 (ఆంధ్ర జ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి ఆదివారం 1,849 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా ప్రస్తుతం 68.118 టీఎంసీల నిల్వ ఉంది. దిగువ కండలేరుకు 200, డెల్టాకు 2,750, ఉత్తర కాలువకు 650, దక్షణ కాలువకు 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	138
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	246
స్కిన్‌లెస్	270
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7782
వెండి కిలో ధర	రూ. 93,600
వెండి ఒక గ్రాము	రూ.96.60

విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు

వింజమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం రోజు కూడా వింజమూరు పట్టణం, మండలాల్లో మద్యం, మాంసం విక్రయాలు విచ్చలవిడిగా నిర్వహించారు. పలు సెంటర్‌లలో మాంసం, మద్యం విక్రయాలు జరగడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెంకటాచలం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిడిగుంటపాళెం గ్రామంలో గడ్డి విషం తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి ఆదివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రామయ్య (47) గత వారం రోజుల కిందట మద్యం సేవించి తన భార్యను బెదిరించేందుకు గడ్డి విషం తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారం రోజులుగా చికిత్స పొందుతున్న రామయ్య ఆదివారం మృతిచెందాడు. దీంతో మృతుడి కుమారుడు చైతన్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ నేత కనుసన్నల్లో అనికేపల్లిలో జోరుగా గ్రావెల్ తరలింపు

- రెవెన్యూ అధికారులకు గ్రామస్థుల ఫిర్యాదు

వెంకటాచలం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనికేపల్లి గ్రామంలో ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా ఓ వైసీపీ నేత కనుసన్నల్లో యథేచ్ఛగా గ్రావెల్ రవాణా సాగింది. దీనిపై గ్రామస్థులతో కలిసి టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్ రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనికేపల్లిలోని ఆ వైసీపీ నేత నివాసం పక్కన పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన గ్రావెల్‌ను జేసీబీ ద్వారా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గొలగమూడిలోని ఒక ప్రైవేటు స్థలానికి తరలించారు. కూటమి ప్రభుత్వంలో కూడా ఆ వైసీపీ నేత యథేచ్ఛగా గ్రావెల్ తరలించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



అనికేపల్లిలో గ్రావెల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్లు

న్యూస్ బాక్స్

విద్యార్థి ఆచూకీ లభ్యం



విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

ఉదయగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గండిపాళెం బాలుర గురుకులం నుంచి శనివారం పారిపోయిన 9వ తరగతి విద్యార్థి వెంకటేశ్వర్లు అచూకీ లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. కడప జిల్లా బద్వేల్ బస్టాండ్‌లో సంచరిస్తుండగా బంధువులు గుర్తించి ఉదయగిరి పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడంతో ఎస్ఐ తల్లి దండ్రులకు అప్పగించారు.

మహాసభలపై ప్రచారం

కావలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3వరకు జరుగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య, నాయకులు కృష్ణమోహన్‌లు పిలుపునిచ్చారు. శాంతినగర్‌లో ఆదివారం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు పసుపులేటి తిరుపాలు ఆవిష్కరించారు. కిష్టయ్య, సత్యం, బాబూరావు, నవీన్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

కావలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): డీఆర్, విశ్వోదయ సేవాసమితి సభ్యులు ఆదివారం సమితి కార్యాలయంలో 60మంది వృద్ధులకు బియ్యం, నిత్యావసరాలు, కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడి డీఆర్ కుమారులు వినయ కుమార్‌రెడ్డి, విద్యాధర్‌రెడి, సేవాసమితి సభ్యులు రామకృష్ణ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ఆందోళన

అల్లూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): స్థానిక మారుతీ కాలనీకి చెందిన తంబి సురేష్ (35) ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయని మృతుడి కుటుంబ సభ్యులు ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మూడురోజులుగా భార్య తరపు కుటుంబసభ్యులు అవమానకరంగా దాడి చేసి అతని మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించి మృతికి కారకులైనట్లు చెప్పారు. కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ కిషోర్‌బాబు చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

మాంసం.. మద్యం విక్రయాలు

వలేటివారిపాలెం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం, మద్యం విక్రయాలు నిషేధించాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసినా అమ్మకందారులు వీటిని ఏవీ పట్టించుకోలేదు. ఆదివారం వలేటివారిపాలెంలో మాంసం, చేపల విక్రయాలను రహదారుల పైనే యథేచ్ఛగా విక్రయించారు. మద్యం దుకాణం మాత్రం మూసివేసినా వెనుక వైపున అమ్మకాలు జరిపారు. .

● ఎగరని జాతీయ జెండా

స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించలేదు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేయలేదు. చట్టబద్ధంగా అన్ని కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను వీరు బేఖాతరు చేశారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

అంబరాన్నంటిన గణతంత్ర సంబరాలు

● కావలిలో వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ ● వాడవాడలా వేడుకలు
● రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

కావలి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ జాతీయజెండాతో దేశభక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో వంశీకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జెండా వందనం చేశారు. విఘ్నేశ్వర నృత్యకళా నిలయం నాట్యాచార్యులు ముత్తంశెట్టి ఉమామహే శ్వరరావు పర్యవేక్షణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులకు ఉత్తమ సేవలం దించిన వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహుమతులను ఎమ్మెల్యే అందించారు.

● కావలి ఐకానిక్ సెంటర్‌లో..

ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్వీయ నిధులతో ఏర్పాటు చేసిన కావలి ఐకానిక్‌గా నిలిచిన వంద అడుగుల జాతీయ జెండా వద్ద జరిగిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి కనకపట్నంగా రూపుదిద్దుకోనుందన్నారు. రామయపట్నం పోర్టు, ఇండోసోల్ పరిశ్రమ, ఆయిల్ కార్పొరేషన్, దామవరం విమానాశ్రయం ఏర్పాటుతో లక్షలమంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

● మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రావణ్‌కుమార్, పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య జెండా ఆవిష్కరించారు. ఎంఈవో గోవిందయ్య పలు పాఠశాలలో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ గావించారు.

● 777మంది రక్తదానం

రెడ్‌క్రాస్, అభయం స్వచ్ఛంద సంస్థ, టీం సేవియర్స్, విట్స్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీచైతన్య, శ్రీసాయి కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 777 మంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని రక్తదాతలను అభినందించారు. మరో ప్రాణం కాపాడేందుకు 50శాతం కాలేయం దానం చేసిన భార్గవ్‌ను శాలువాతో సత్కరించారు.

● కొండాపురం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆదినారాయణ, ఎంపీపీ బొడ్డు అనూరాధ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోటేశ్వరరావు, విద్యావనరుల కేంద్ర వద్ద ఎంఈవో 1,2 రవికుమార్, అనందరావులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరావులు జెండాను ఎగురవేశారు.

● కావలి రూరల్: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి, 1వ, 2వ, రూరల్ పోలీస్ స్టేషన్లలో సీఐలు ఫిరోజ్, గిరిబాబు, రాజేశ్వరరావు, వ్యవ సాయశాఖ కార్యాలయంలో ఏడీఏ నాగరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, జట్పీటీసీ జంపాని రాఘవులు, ఎంపీపీ ఆలూరు కొండమ్మ, డీటీలు మురళీధర్ రాజు, ఉరూజ్, ఆర్ఐ పృథ్వీ, సర్వేయర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

● అల్లూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డీటీ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, సబ్‌రిజిస్ట్రారు రవిజోసెఫ్, పోలీస్‌స్టేషనులో ఎస్ఐ కిషోర్‌బాబు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఉమామహేశ్వరరావులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, రమణయ్య, నరేంద్ర, కృష్ణ, మాల్యాద్రి, కరుణాకర్ పాల్గొన్నారు.

● కలిగిరి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రత్యూష, ఎంపీపీ ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, టీడీపీ కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, చీమల తాతయ్య, కాకు మహేష్, స్వర్ణ కొండయ్య, యల్లకర సతీష్ పాల్గొన్నారు.

● వలేటివారిపాలెం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్‌అమీద్, మండల కార్యాలయం ఎదుట ఎంపీడీఓ నరేంద్రదేవ్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ బ్రహ్మయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 మల్లికార్జునరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీనివాసరావు, హైస్కూల్‌లో హెచ్‌ఎం కమల్‌కుమార్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి గోవర్ధిని, చుండి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వర్ జెండాలు ఎగురవేశారు.



కావలి: జెండా వందనం చేస్తున్న డీఎస్పీ శ్రీధర్



కందుకూరు: టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● లింగసముద్రం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ-2 శివకుమార్, పీహెచ్‌సీలో వైద్యులు రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ షేక్ మహబూబ్ సుభానీలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి టీడీపీ నాయకుడు బాల నారాయణ కార్లు, ఆటో రిక్షాకార్మికులు పూలమాల వేసి నివాళి అర్పించారు. పెదపవనిలో జనసేన నాయకులు నాగేశ్వరరావు, మనోహర్‌లు పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

● బిట్రగుంట: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సురేష్‌బాబు, మండల కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపీపీ సుజాత, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ భోజ్యా జెండా ఎగురవేశారు. బిట్రగుంట ఫుట్‌బాల్ క్రీడామైదానంలో వాకర్స్ అసోసియేష్ అధ్యక్షుడు స్వర్ణన్‌రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయలో నిర్వహించారు.

● దగదర్తి (బిట్రగుంట): రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మాలేపాటి సోదరులు విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు.

● జలదంకి: తహసీల్దారు కార్యాయలంలో జరిగిన వేడుకలో తహసీల్దారు ప్రమీల వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి అధ్యక్షతన నెహ్రూనగర్ గిరిజనకాలనీలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించార. నియోజకవర్గ సంవిదాన్ గౌరవ్ అభియాన్ కన్వీనర్ కుట్టుబోయిన బ్రహ్మానందం అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వడ్డె శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

● కందుకూరు: స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ, టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే ఇంటూరి, కమిషనర్ అనూషతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఇక్బాల్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ రత్నావలి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన వేడుకలో సీడీపీఓ శర్మిష్ట పాల్గొన్నారు. నియోజకవర్గ బీజేపీ నాయకులు టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీజేపీ, వైసీపీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. పెద్దబజారులోని గాంధీ విగ్రహం వద్ద విగ్రహకమిటీ సభ్యులు పబ్బిశెట్టి వరదరాజా, నల్లమల్లి వెంకటేశ్వర్లు వేడుకలు నిర్వహించారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో వేడుకలు జరిగాయి.

● ఆత్మకూరు: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాల్లో వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయంలో సీఐ గంగాధర్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈలు, ఎస్ఐలు షేక్ జిలాని, సాయిప్రసాద్, కాసా శ్రీనివాసులరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఆర్డీవో కార్యాలయ ఆవరణలో..

ఆర్డీవో పావని, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగాప్రసాద్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కార్మికులు పాల్గొన్నారు.

● మేకపాటి క్యాంపు కార్యాలయంలో

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో ఏబిసీడబ్ల్యు శ్రీదేవి, బీసీ బాలికల కళాశాల, బాలికల వసతిగృహాల్లో హెచ్‌డబ్ల్యువోలు సునీత, మమత, ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లలో హెచ్‌డబ్ల్యువోలు స్పందన జెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్‌జైలు, అటవీశాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఎంఈవో, ఆర్టీసీ డిపో, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మువ్వెన్నెల జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండల పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ వసతిగృహాల్లో వేడుకలు నిర్వహించారు.

● సంగం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయక్, సర్కిల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో వినయ్ కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ మన్మధరావు జెండాను ఆవిష్కరించారు. సచివాలయాల్లో ఆయా సచివాలయ కార్యదర్శులు, సర్పంచులు జెండాను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేటు పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల్లో ఆయా ప్రిన్సిపాల్స్, వసతిగృహాల్లో వార్డెన్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. .

● కలువాయి: తహసీల్దారు శ్యామ్‌సుందర్ రాజు, ఎస్ఐ సుమన్, కలువాయి మేజర్ కార్యదర్శి సుధాకర్, తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. రాజుపాళెం పరమానంద ఆశ్రమంలోని వేద పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రమా కుమారి ఉత్తమ వైద్యాధికారిగా డీఎంహెచ్‌వో చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో కస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్‌గా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఉత్తమ జిల్లా సీఆర్‌ఎంటీగా డీఈవో బాలాజీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

● మర్రిపాడు: అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తహసీల్దారు అనీల్‌కుమార్, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కావలి: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, అధికారులు, ప్రజలు

● అనంతసాగరం: తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సుభాషిణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సంపూర్ణమ్మ, గ్రంథాలయం వద్ద పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● చేజర్ల: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మురళి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలలిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుమలరావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుజన, వ్యవసాయ కార్యాలయంలో ఏవో శశిధర్, చిత్తలూరు పీఏసీఎస్ కేంద్రంలో నవీన్, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, సచివాలయ కేంద్రాలలో జెండా వందనం నిర్వహించారు. ఆదురుపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి ఇంటర్ విద్య కోసం ఇబ్బంది పడుతున్న మల్లెల సతీష్‌కు స్థానిక సోషల్ ఉపాధ్యాయుడు యానిదిరెడ్డి రూ. 40వేలు అందజేశారు. టికే.పాడు ఉన్నత పాఠశాలలో గతేడాది మొదటి మూడు స్థానాలు నిలిచిన విద్యార్థులకు దాతలతో రూ.80 వేల నగదు అందజేశారు.

● ఏఎస్ పేట: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సైదులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో ప్రసన్నకుమారి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సాయిప్రసాద్, ఖాజానాయబ్ రసూల్ దర్గా వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఈవో మహమ్మద్ హుసేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని పాఠశాలలు, సచివాలయులు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● ఉదయగిరి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అంజయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకట్రావు, తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, అటవీ కార్యాలయాల్లో తహసీల్దారు సుభద్ర, ఎంపీడీవో అప్పాజీ, ఎంఈవో-2 శ్రీనివాసులు, బీఎస్ కుమార్‌రాజా, ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జీ కృష్ణారెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

● దుత్తలూరు: మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, పోలీస్‌స్టేషన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేసి వివిధ పోటీల విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.

● ఉదయగిరి రూరల్ (వరికుంటపాడు): తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధాకర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రఘునాథ్ జెండావిష్కరించారు. వ్యవ సాయ, హౌసింగ్, సొసైటీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించలేదని విమర్శలు వెల్లువె త్తున్నాయి.

● వింజమూరు: పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సృజన, తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ త హసీల్దారు శ్రీనివాసులు జెండా ఎగురవేశారు. మండల కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి జెండా ఎగరవేశారు.



బిట్రగుంటలో..



ఆత్మకూరు: ఇరిగేషన్ కార్యాలయంలో..



సంగం: తహసీల్దారు కార్యాలయంలో..



వింజమూరు: జెండా ఆవిష్కరణలో డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు



అల్లూరు: జెండాను ఆవిష్కరించిన సబ్ రిజిస్ట్రారు రవిజోసెఫ్



కలిగిరి: పాల్గొన్న ఎంపీపీ తదితరులు



వలేటివారిపాలెం: పాల్గొన్న తహసీల్దార్ అబ్దుల్ అమీద్



ఆత్మకూరు: నివాళులఅర్పిస్తున్న కేతా వేణుగోపాల్‌రెడ్డి



చేజర్ల: తహసీల్దారు కార్యాలయంలో..



అనంతసాగరం: బహుమతులు ఇస్తున్న ఉపాధ్యాయులు



వరికుంటపాడు : అధికారుల జెండా వందనం



పురస్కారంపై ఎమ్మెల్యే హర్షం

కందుకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్రం ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ పురస్కారం ప్రకటించటంపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సినీరంగం, రాజకీయరంగంలోను అన్‌స్టాపబుల్‌గా వెలు గొందుతున్న బాలకృష్ణకు తగి న గుర్తింపు అని పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలగట్ల పెన్నానది ఒడ్డున ఉన్న నాగారపమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.

అవార్డు గ్రహీతకు సత్కారం

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంపీడీవో షాలెట్‌ను ఆదివారం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో, ఈవోఆర్డీ, సిబ్బంది పాల్గొన్నారు.

● ఉదయగిరి: విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన మండలంలో పలువురు అధికారులు ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరు, ఎస్పీల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నెల్లూరు పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో అప్పాజీ, ఆర్టీసీ డిపో మేనేజర్ మారెళ్ల శ్రీనివాసరావు, కానిస్టేబుల్ ప్రశాంత్, వీఆర్వో అనూష ప్రశంసాపత్రాలు అందుకున్న వారికి పలువురు అభినందనలు తెలిపారు.

● దుత్తలూరు: విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ చేతుల మీదుగా తహసీల్దారు వై నాగరాజు ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఆయన్ను పలువురు అభినందించారు.

● ఉదయగిరి రూరల్ (వరికుంటపాడు): ప్రజాసేవలో భాగంగా తనవంతు కృషిచేస్తున్న లార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు నూనె ప్రసాద్ ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆనంద్, కృష్ణకాంత్‌ల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఆయనకు అభినందనలు తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి



ఎంపీడీవోను సన్మానిస్తున్న సిబ్బంది

ఎమ్మార్పీఎస్ నేతల సంబరాలు

కందుకూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎమార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంపై స్థానిక సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ వేడుకలు జరుపుకుంటున్నారు. పందలపాడు ఆదిఆంధ్ర కాలనీలో సీనియర్ వర్ల దేవదాస్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కేకు కట్ చేశారు.

● సీతారామపురం: మందకృష్ణ మాదిగకు పద్మభూషణ్ పురస్కారం వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి నేలటూరి జాషువా, మండల దళిత నాయకుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, ఇజ్రాయిల్, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం : సంబరాల్లో నాయకులు

త్యాగరాజ స్వామి ఆరాధన

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బాలాజీనగర్ త్యాగరాజస్వామి



త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవంలో సంగీత కచేరి చేస్తున్న కళాకారులు

కల్యాణ మండపంలో ఆదివారం త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా జరిగింది. స్వరార్చనలో 20 మంది చిన్నారుల నుంచి పెద్దల వరకు చేసిన వీణా కచ్చేరి అలరించింది.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రాపూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జాప్యం విషయంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రంగయ్యమాదిగ కోరారు. ఆదివారం మండలంలోని సైదరాసుపల్లి గ్రామంలో డప్పు కొట్టి ప్రచారం చేశారు. అలాగే మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయమని అన్నారు.

బంపర్ డ్రా కారు విజేత అరుణ



సీఎంఆర్‌లో లక్కీ డ్రా తీస్తున్న గిరిధర్‌రెడ్డి

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 26(ఆంధ్రజ్యోతి) : సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో ఆదివారం రాత్రి చందనా సీఎంఆర్ సంక్రాంతి బంపర్ డ్రా తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని సంక్రాంతి బంపర్ డ్రాలో కారు విజేతగా వెంకటాచలం మండలం పూడిపర్తి ఎగువమిట్టకు చెందిన జి.అరుణ (కూపన్ నెంబరు 95799) నిలిసిందని ప్రకటించారు. ఆమెను ఫోన్‌లో పలకరించి అభినందించారు. వీక్లీ డ్రా విజేతగా బి.శ్రేయాన్స్ (కూపన్ నెంబరు 83602) ప్రకటించారు. అలాగే 35 మంది డైలీ డ్రా విజేతలను ఎంపిక చేశారు. గత వారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాసరావు, రాజీయాడ్స్ అధినేత పెంచలయ్య, టీడీపీ నాయకులు మదన్‌మోహన్, దాట్ల చక్రవర్తి, హరిణి, జడ్‌శైలేష్, మేనేజర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

సంవిధాన్ గౌరవ్ యాత్ర అభియాన్

బుచ్చిరెడ్డిపాళెం, జనవరి 26, (ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీలోని రామచంద్రాపురంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు రామిశెట్టి కల్యాణ్‌కుమార్ అధ్వర్యంలో ఆదివారం సంవిధాన్ యాత్ర అభియాన్ నిర్వహించారు. కార్యక్రమంలో భైరి శ్రీనివాసులు, చలంచర్ల శ్రీదేవి, కాసా శ్రీనివాసులు, రామిశెట్టి మోహన్‌బాబు, నాగవేణి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

'గడప గడపకు' గొప్ప అనుభూతినిచ్చింది : గిరిధర్‌రెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి

నెల్లూరురూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పల్లెలో ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తొలి విడతగా నిర్వహించిన 'గడప గడపకు' కార్యక్రమం గొప్ప అనుభూతిని ఇచ్చిందని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని తన కార్యాలయంలో మలివిడత కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గొల్లకందుకూరుతో మొదలైన ఈ కార్యక్రమం శనివారం కొమ్మరపూడితో ముగిసిందన్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు వారు చూపుతున్న ప్రేమానురాగాలు వెలకట్టలేనివని, తమ కుటుంబాన్ని ప్రజలు సొంత కుటుంబ సభ్యులుగా దగ్గరకు తీయడం మరొక జన్మకు కూడా తీర్చుకోలేని రుణమన్నారు. మలివిడత ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీన ములుముడిలో మొదలై ఫిబ్రవరి 11న కొండ్లపూడిలో ముగిస్తుందని తెలిపారు.

అలరించిన పౌరాణిక నాటకాలు

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : సింహపురి పద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్వతంత్ర పార్కులో జరిగిన 3 పౌరాణిక నాటకాల ప్రదర్శన అలరించింది. స్వర్గీయ చీమకుర్తి నాగేశ్వరరావు వర్ధంతి, అమరులైన పద్య నాటక కళాకారుల సంస్మరణ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అమరావతి కృష్ణారెడ్డి ప్రారంభించారు. బాలనాగమ్మ, దేవనర్తకి, సత్యహరిశ్చంద్ర నాటకాల్లో సీన్లు ప్రదర్శించారు.

బాలకృష్ణకు పద్మభూషణ్‌పై హర్షం

నెల్లూరు(సాంస్కృతికం,ఆంధ్రజ్యోతి): హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం రిపబ్లిక్ డే సందర్భంగా పద్మభూషణ్ ప్రదానం చేయడంపై తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి దోర్నాల హరిబాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సౌత్‌మోపూరు వాసులకు ఈ మట్టిరోడ్డే దిక్కు





కూలిన జడ్పీ స్కూలు ప్రహరీ గోడ

అంతర్గత రోడ్లు లేక ప్రజల అవస్థలు.. ప్రహరీ కూలి ఉన్నత పాఠశాల రక్షణకు ఇక్కట్లు.. ఆక్రమణకు గురవుతున్న శ్మశానాలు.. వంద కుటుంబాలున్న కనుజులమిట్ట ఎస్టీ కాలనీకి దారిలేక ఇబ్బందులు... ముంపు గుప్పెట్లో చిక్కుకున్న శ్రీరామ కాలనీ.. కాలువలు లేక రోడ్డెక్కుతున్న మురుగు వెరసి సౌత్‌మోపూరు గ్రామం సమస్యల సుడిలో చిక్కుకుంది. నెల్లూరు నగరానికి పడమర దిక్కున 24 కి.మీ దూరాన మండలంలోని పెద్దగ్రామంగా గుర్తింపు పొందింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా ప్రజలకు మెరుగైన వసతులు ఇప్పటికీ దూరంగానే ఉన్నాయి. ఈ గ్రామం స్థితి, గతులపై ఆంధ్రజ్యోతి పరిశోధనాత్మక కథనం..

- నెల్లూరు రూరల్ (ఆంధ్రజ్యోతి)



సమస్యలివి.. పట్టించుకోండయా!

ఆరు వేల మంది జనాభా, 4 వేల మంది ఓటర్లు, 12 పంచాయతీ వార్డులు కలిగిన సౌత్‌మోపూరు నెల్లూరురూరల్ మండలంలోనే మేజర్ పంచాయతీ. ఇంటి, కొళాయి పన్నులు, ఆర్థిక సంఘం నిధులు మాత్రమే ఆదాయ వనరుగా పాలన సాగుతున్న ఈ పంచాయతీ వాసులను అనేక సమస్యలు చుట్టుముట్టాయి. అంతర్గత రోడ్లు మట్టితో ఉండటం వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్డెక్కుతోంది. వెదజల్లే దుర్వాసనను భరించలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. అంటురోగాల భయమూ వెంటాడుతోంది. ఇక పదెకరాల విస్తీర్ణంలో వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉన్నా చుట్టూ గోడ లేక రక్షణ కరువైంది. రాత్రుళ్లు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. గతంలో ఉన్న గోడ కూలిపోవడంతోనే ఈ సమస్య తెలెత్తింది. గ్రామంలో 4 ప్రాంతాలలో శ్మశానాలు ఉండగా, రెండు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి.



కనుజులమిట్టలోని ఎస్టీ కాలనీకి వెళ్లే చెరువుకట్ట దారి

- సౌత్‌మోపూరు వాసుల బాధలు వర్ణనాతీతం
- అంతర్గత రోడ్లు లేక అవస్థలు
- కాలువలు లేక ఉప్పొంగుతున్న మురుగు
- ఆక్రమణదారుల చేతుల్లో శ్మశానాలు
- దారి కోసం కనుజులమిట్ట ఎస్టీల వేడుకోలు
- ముంపు గుప్పెట్లో శ్రీరామకాలనీ

పంచాయతీ పేరు	: సౌత్‌మోపూరు
వార్డుల సంఖ్య	: 12
ఆదాయ వనరు	: ఇంటి, కొళాయి పన్నులు, ఆర్థిక సంఘం నిధులు
జనాభా	: 6 వేలు
ఓటర్లు	: 4 వేలు
స్త్రీలు	: 2,100
పురుషులు	: 1900
ప్రధాన జీవనాధారం	: వ్యవసాయం
విద్యా సంస్థలు	: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వాణిశ్రీ జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల
విద్యార్థుల సంఖ్య	: 420

కనుజులమిట్టకు దారేది?

గ్రామానికి పడమర దిక్కున చెరువు కరకట్టకింద ఉన్న ఎస్టీకాలనీ కనుజులమిట్టలో వంద కుటుంబాలు ఉన్నాయి. అయితే, ఈ కాలనీకి దారి కరువయ్యింది. చెరువు కరకట్ట మీదగానే రాకపోకలు సాగించాలి. ఈ దారిని ఆధునీకరిస్తే ఎస్టీలకు ఉపయోగకరంగా ఉండటంతోపాటు వందల ఎకరాల రైతాంగానికి బాట ఏర్పాడటం, ఉప్పుటూరు వాసులకూ సౌకర్యవంతంగా ఉంటుంది. గతంలోనే అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు వాటన్నిటినీ కాగితాలకే పరిమితం చేసి చేతులు దులుపుకున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ ప్రాంతానికి రోడ్డు ఏర్పాటు చేస్తారనే ఆశగా కాలనీవాసులు ఉన్నారు.

గ్రామస్వరూపం ఇదీ..

30 ఏళ్ల క్రితం రెండు వేల మంది జనాభాతో అటు మైనర్, ఇటు మేజర్‌కాక నడుమనున్న సౌత్‌మోపూరు అంచెలంచెలుగా ఎదిగి పెద్ద పంచాయతీగా మేజర్ హోదాలో నిలిచింది. నెల్లూరు రూరల్ మండలంలోని 18 పంచాయతీల్లో 4 వేల మంది ఓటర్లు ఉన్న ఏకైక గ్రామం కూడా ఇదే. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక వైద్య కేంద్రం, విద్యుత్ సబ్ స్టేషన్, బ్యాంకు, కల్లుగీత, చేనేత సహకార సంఘాలు, ఉన్నత పాఠశాల, బీసీ బాలుర వసతి గృహం ఈ గ్రామంలో ఉన్నాయి. ఇక ప్రతి పది కుటుంబాలలో నలుగురు ఉద్యోగులు, వంద కుటుంబాలలో 90 శాతం విద్యావంతులు, 40 కుటుంబాలకు చెందిన వ్యక్తులు వివిధ దేశాలలో స్థిరపడి ఉండటం గమనార్హం. రెండు ఎంపీటీసీ స్థానాలకు అర్హత ఉన్న ఈ పంచాయతీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా సాధ్యంకాకపోవడం ఇక్కడ ప్రజలకు అసంతృప్తినిచ్చింది.

4వేల ఎకరాల్లో సేద్యం

4 వేల ఎకరాల వ్యవసాయ విస్తీర్ణం ఉన్న పొలాలకు చెరువులు, కనుపూరు కాలువ ప్రధాన సాగునీటి వనరు. రబీ ప్రధాన వ్యవసాయ సీజన్‌లో వరి, ఖరీఫ్, ఎడగారు సీజన్‌లలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న ఈ ప్రాంత రైతులు నెల్లూరు, చెన్నైలోని రెడ్‌హిల్స్ కేంద్రాలుగా పంట విక్రయాలు జరుపుతారు. గ్రామంలో 250 కుటుంబాలు రైతు కూలీలుగా, మరో 250 కుటుంబాలు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయి.

అభివృద్ధికి సహకరించాలి



గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వం చేయూత ఇవ్వాలి. నిధులు మంజూరు చేస్తే ప్రజల కష్టాలు తీరుతాయి. రోడ్లు, డ్రైన్లు, ఇతర ప్రజా ఇబ్బందులు గట్టెక్కాలంటే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి.

- తిరువీధుల పోలయ్య, సర్పంచి

హైస్కూల్‌కు రక్షణ కల్పించాలి



మా గ్రామంలో హైస్కూల్ చాలా పెద్దది. ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. చుట్టూ ప్రహరీగోడ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పశువులు లోపలకి వెళ్లి మొక్కలు తినేస్తున్నాయి. దీని వల్ల చెట్లు పెంచలేని పరిస్థితి. ప్రహరీగోడ నిర్మిస్తే చాలా ఉపయోగం.

- జక్కల సుబ్బయ్య

అంతర్గత రోడ్లు అవసరం



గ్రామంలో అంతర్గత రోడ్లు లేక అవస్థలు పడుతున్నాం. వర్షాకాలంలో రోడ్లంతా బురదమ యమై నడవలేకున్నాం. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అంతర్గత రోడ్లు నిర్మిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇక ఇళ్ల చుట్టూ మొక్కలు ఉన్నాయి. వీటినీ తొలగించాలి.

- ఆలకుంట శీనయ్య

ముంపు నుంచి కాపాడాలి



మా గ్రామంలో ఎస్టీలు ఎక్కువగా జీవించేది శ్రీరామ కాలనీలోనే. ఆ ప్రాంతం ముంపు గుప్పెట్లో చిక్కుకుని ఉంది. దానిని లెవలింగ్ చేస్తే ఎస్టీలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వరద వచ్చినప్పుడల్లా వారంతా గ్రామంలో తలదాచుకోవాల్సి వస్తోంది.

- పీ పుట్టయ్య

కనుజులమిట్టకు దారి వేయాలి



వంద కుటుంబాలకుపైగా గిరిజనులు ఉండే కనుజులమిట్టకు దారి వేస్తే వారితోపాటు రైతులకూ ఉపయోగం. పైగా మా పక్క ఊరైన ఉప్పుటూరుకు వెళ్లేందుకు సులభంగా ఉంటుంది. ఈ దారి మా గ్రామానికి ఎంతో ఉపయోగం.

- అచ్చి నారాయణ

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

నెల్లూరు(జడ్పీ), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యుత్ శాఖ జిల్లా కార్యాలయంలో ఆ శాఖ ఎస్ఈ విజయన్ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖలో ప్రశంసా పత్రాలు పొందిన అకౌంట్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాలచంద్ర, శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ దామోదర్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు.

- నెల్లూరు(వైద్యం): నగరంలోని ఇందిరాభవన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన గణతంత్ర దిన వేడుకలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, నేతలు ఉడతా వెంకట్రావుయాదవ్, ఏటూరి శ్రీనివాసులరెడ్డి, తలారి బాలసుధాకర్, మోహన్ రెడ్డి, హుస్సేన్‌బాషా, అల్లాఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.
- నెల్లూరు(సిటీ): నెల్లూరురూరల్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు లాజరస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలేంద్రకుమార్, పోలీసు స్టేషన్‌లో సీఐ గుంజి వేణు, వ్యవసాయ, వెలుగు, ఐసీడీఎస్ కార్యాలయాల్లో స్థానిక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అల్లీపురంలోని ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నేత పోలూరు సుబ్బయ్య గణతంత్ర వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి జెండా ఆవిష్కరించారు.



గణతంత్ర వేడుకల్లో వివేకానంద వాకర్స్ సభ్యులు

- నెల్లూరు(విద్య): విద్యా సంస్థల్లో 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో డాక్టర్ ఆర్.బాలాజీ రావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఏడీలు, డిప్యూటీ ఈవోలు, తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని ఓవెల్ జూనియర్ కళాశాలలో రచయిత అల్లు భాస్కర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ వేణు, సీఈవో ప్రమీల, ఈడీ, వైస్ ప్రిన్సిపాల్, డీజీఎం, ఏజీఎం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.
- మూలాపేట ఈఎస్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కర్నూలు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఈశ్వర వెంకట ప్రసాద్, చిత్తూరు స్పెషల్ న్యాయాధికారి శాంతిలు జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివరామ్ ప్రసాద్, తెలుగు పండిట్ మధిర రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గణతంత్ర వేడుకలు నిర్వహించి వాకర్స్‌కు జాతీయ జెండాలు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపీనాథ్, గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.
- నెల్లూరు(క్రైం): జనసేన పార్టీ జిల్లా, నగర కార్యాలయాల్లో నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, నగర అధ్యక్షుడు సుజయ్‌బాబుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునుకుల కిషోర్, చప్పిడి శ్రీనివాసులురెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్లు కోల విజయలక్ష్మి, నాగరత్నం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.
- బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్, నాయకులు సురేంద్రరెడ్డి, పొట్లూరి శ్రీనివాసులు, పెంచలయ్య పాల్గొన్నారు.
- ఆర్టీసీ ఆర్ఎం కార్యాయలంలో ఇన్‌చార్జ్ ఆర్ఎం షమీమ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విధుల్లో ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రతిభ పురస్కారాలు అందించారు.
- నెల్లూరు(హరనాధపురం) : వాత్సల్య అనాథ శరణాలయంలో ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాసరాజు, హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, వాత్సల్య ఆర్గనైజింగ్ కార్యదర్శి జీవీ సాంబశివరావు, తదితరులు జెండా ఎగురవేశారు.
- మెప్మా కార్యాలయంలో పీడీ రాధమ్మ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.
- ఎన్‌డీసీఎంఎస్ కార్యాలయంలో బిజినెస్ మేనేజర్ వెంకటస్వామి జెండా ఆవిష్కరణ చేశారు.
- బుచ్చిరెడ్డిపాళెం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు, ఎంపీడీఓ, తదితర కార్యాలయాల్లో తహసీల్దారు వెంకటేశ్వర్లు, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, సీఐ శ్రీనివాసులురెడ్డి జెండా ఆవిష్కరించారు.
- కోవూరు: స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయాధికారి చైతన్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు నిర్మలానందబాబ, పోలీసు సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పాల్గొన్నారు. మండల కార్యాలయంలో ఎంపీపీ పార్వతి, ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన జెండాను ఎగురవేశారు.



ఈఎస్ఆర్ఎం పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రముఖులు



ఓవెల్ కళాశాలలో పోటీలను తిలకిస్తున్న...

- విడవలూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్ఐ నరేష్‌కుమార్‌లు పాల్గొన్నారు. ముదివర్తి పంచాయతీలో జరిగిన వేడుకలో సర్పంచు విడవలూరు నిర్మలమ్మ, ఇమాంభాష, పాల్గొన్నారు. ఊటుకూరు హైస్కూల్‌లో కోవూరు మాజీ ఏఎంసీ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.
- ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఈవో జగదీష్‌పటేల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతిభ చూపిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. అదాని వరల్డ్ స్కూల్ పరిపాలన భవనంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఓఓ రాజన్‌బాబు, వెంకటేష్ భాస్కర్, జి వేణు గోపాల్, గణేష్‌శర్మ, మృత్యుంజయరామ్ పాల్గొన్నారు.
- వెంకటాచలం: తహసీల్దారు, ఎంపీడీవో, పోలీసుస్టేషన్, రైల్వేస్టేషన్, మండల వ్యవసాయాధికారి, గృహనిర్మాణ శాఖ కార్యాలయాలు, కసుమూరు, ఇస్కపాళెం, వెంకటాచలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, స్వర్ణభారత్ ట్రస్టులో జాతీయ జెండా ఎగురవేశారు.
- విక్రమ సింహపురి యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ సారంగం విజయభాస్కర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీ త, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, అందె ప్రసాద్, డాక్టర్ ఎం హుస్సేనయ్య, డాక్టర్ హనుమా రెడ్డి, డాక్టర్ ఆర్ మధుమతి పాల్గొన్నారు.
- సైదాపురం: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల ల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రమాదేవి, ఎంపీపీ పెంచల మ్మ, జడ్పీటీసీ పోలయ్య, ఎస్ఐ కాంతికుమార్, ఏపీఎం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.
- రాపూరు: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ మారెళ్ల భవానీ జాతీయ జెండాను ఎగురవేశారు.
- తోటపల్లిగూడూరు: తహసీల్దారు కృష్ణప్రసాద్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ వీరేంద్రబాబు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ చావా సుధారాణి, చావా రమేష్‌నాయుడు, సౌత్ ఆములూరు హెచ్ఎం అహ్మద్ బాషా, డిప్యూటీ తహసీల్దారు శివయ్య, వెంకన్నపాలెం సాగునీటి సొసైటీ అధ్యక్షుడు చింత సీతారామయ్య, కొత్తపాలెం సర్పంచి పద్మావతి పాల్గొన్నారు.
- పొదలకూరు: తహసీల్దారు బి.శివకృష్ణయ్య, సీఐ శివరామకృష్ణరెడ్డి, ఎస్ఐ హనీఫ్. ఎంపీడీవో నరసింహారావు, డాక్టర్ ప్రసాద్‌లు ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, కోవూరు బక్కయ్యనాయుడు, పులిపాటి వెంకటరత్నంనాయుడు, బి.మల్లికార్జున్ నాయుడు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
- మనుబోలు: తహసీల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఏఎస్ఐ రవిచంద్ర, విద్యుత్ శాఖ ఏఈ అనీల్‌కుమార్‌లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టీడీపీ రాష్ట్ర రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్ నివాళులర్పించారు.
- వీరంపల్లి ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలను, కొండుపాళెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటి ఛైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొట్లేళ్ల ప్రసాద్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.
- ఇందుకూరుపేట: పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో నెల్లూరు రవీంద్రరెడి, గణేశం సుమంత్‌రెడ్డి జెండా ఎగురవేశారు. గాంధీ, పొణక కనకమ్మ విగ్రహాలకు పూలమాల వేశారు.



అక్షరం అండగా..
పరిష్కారమే అజెండాగా..

పరిష్కార వారధిగా...



- రేపు తిరుపతిలో జనస్వరం వినిపించనున్న ఆంధ్రజ్యోతి
- హాజరు కానున్న ఎమ్మెల్యే ఆరణి, కమిషనరు మౌర్య, కార్పొరేటర్ అన్నా అనిత

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గత 22 ఏళ్ల నుంచీ అక్షరమే ఆయుధంగా అటు ప్రజల సమస్యలను ఎత్తి చూపడంతో పాటు ఇటు అక్రమార్కులపై పోరు సాగిస్తున్న ఆంధ్రజ్యోతి తాజాగా తన అక్షయ తూణీరం నుంచీ మరో సరికొత్త అస్త్రం సంధిస్తోంది. 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' నినాదంతో జనం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు వాటి పరిష్కారానికి కూడా తన వంతు ప్రయత్నం చేయనుంది. సమస్యలు చుట్టుముట్టిన ప్రాంతాలలో సభలు నిర్వహించి జనవాణి వినిపించడం, దాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి యత్నించడమే ఈ కార్యక్రమ ఉద్దేశం. అందులో భాగంగా జిల్లాలో తొలిసభ ఈనెల 28న మంగళవారం తిరుపతిలో చేపడుతోంది. నగరంలోని అతిపెద్ద మురికివాడగా కార్పొరేషన్ గుర్తించిన జీవకోన ప్రాంతంలో నిర్వహించే ఈ సభలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేటర్ అన్నా అనిత, కమిషనరు మౌర్యతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు హాజరు కానున్నారు. కార్పొరేషన్ పరిధిలోని జీవకోన 45, 46, 47, 48, 49 డివిజన్ల పరిధిలో విస్తరించి వుంది. 12 వేలకు పైబడిన ఇళ్ళు, 50 వేలకు పైగా జనాభా కలిగిన ఈ ప్రాంతంలో తాగునీటి కొరత, పాడైన మురికినీటి కాలువలు, రోడ్లతో జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై ఆంధ్రజ్యోతి ప్రధానంగా దృష్టి సారిస్తోంది. జీవకోనలో సభ నిర్వహించి దానికి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉన్నతాధికారులను, స్థానిక ప్రజలను ఆహ్వానిస్తోంది. స్థానికులు తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధిగా ఆంధ్రజ్యోతి నిలవనుంది. ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రయత్నించనుంది. మౌలిక సదుపాయాల పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ఆ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రజ్యోతి పిలుపునిస్తోంది.



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



సరికొత్త ప్రణాళికతో
సమగ్రాభివృద్ధి
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి): కొత్త ప్రభుత్వంలో జిల్లా సమగ్రాభివృద్ధి జరుగుతోందని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. తిరుపతిలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్.. జిల్లాలో జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. 'సీఎం చంద్రబాబు నాయుడు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తూ ఈ-పంట యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈఏడాదిలో 21 సీహెచ్‌సీ గ్రూపులకు కిసాన్ డ్రోన్లను సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. ఈఏడాది రూ8,232కోట్ల వ్యవసాయ రుణాలను 52,365 మంది రైతులకు పంపిణీ చేశాం. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి పరిచే లక్ష్యంగా పెట్టుకున్నాం. సుమారు 4వేల ఎకరాలకు బిందు సేద్యపరికరాలు అమర్చుటకు అనుమతులు మంజూరు చేశాం. పట్టుపరిశ్రమకు చేయూతనిచ్చేందుకు 51 మంది రైతులకు రూ40లక్షల సబ్సిడీని వారి ఖాతాల్లో వేశాం. అరణియార్ రిజర్వాయర్‌లో చేపలవేట కోసం 500 మంది మత్స్యకారులకు 300 మందికి లైసెన్సులిచ్చాం. 1603 మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్లు, మరపడవలకు లీటరు డీజల్‌పై రూ.9 రాయితీ అందించాం. పులికాట్‌పై ఆధారపడిన 17 గ్రామాల్లోని 20 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధిచేకూర్చాం. తూపిలిపాళెం తీరప్రాంత అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25లక్షల విలువైన వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోంది. పాఠశాల నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. మనబడి-మన భవిష్యత్తు పథకం కింద అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు సురేష్ రాష్ట్రపతి అవార్డు అందుకోవడం గర్వకారణం. పీఎంఏవై గృహనిర్మాణ పథకం ద్వారా 80వేల ఇళ్లు మంజూరైతే 26వేలు పూర్తి కాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. సొంతస్థలంలేని నిరుపేదలకు గ్రామీణప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద ప్రతినెలా 2,63,995 మంది లబ్ధిదారులకు రూ.1,019 కోట్ల పింఛన్లను పంపిణీ చేస్తున్నాం. మెప్మాద్వారా సుమారు 4వేల సంఘాలకు రూ576కోట్లు బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలను అందజేశాం. జిల్లాలో 5712 మంది చేనేత కార్మికులకు రూ4వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నాం. ముద్ర యోజన కింద రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాం. ఈఏడాది 41 బాల్యవివాహాలను అడ్డుకున్నాం. 64 పోక్సో కేసులు నమోదుచేయించాం. ధరలను అదుపులో ఉంచేందుకు 127 రైతుబజార్ల ద్వారా నిత్యావసర సరుకులను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీపం-2 పథకాన్ని అమలుచేస్తున్నాం. తూర్పు ప్రాంతాలలోని తాగునీటి సౌకర్యం కల్పించేందుకు, తిరుమలలో భక్తుల అవసరాలను తీర్చడానికి రూ552.22 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. జలజీవన్ మిషన్ కింద 3లక్షలకుపైగా కుటుంబాలకు తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేశాం. అమృత్ సరోవర్ పథకం కింద 84 చెరువుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. త్వరలో మరో 200 చెరువుల పనులు చేపట్టనున్నాం.

పారిశ్రామికం.. పర్యాటకంపై దృష్టి

జిల్లాలో ఆరు జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయి. మరో ఏడాదిలో అన్నీ అందుబాటులోకి వస్తే జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుంది. ఇప్పటివరకు 129 భారీ పరిశ్రమలు, రూ36వేల కోట్ల పెట్టుబడితో 72వేల మందికి ఉపాధి పొందారు. 2024-25లో 81 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సుమారు 194 ఎకరాలు కేటాయించాం. తద్వారా రూ3వేల కోట్ల పెట్టుబడులతో 3వేల మందికి ఉపాధి లభించనుంది. స్పిరుచ్యువల్, బీచ్, లీజర్ టూరిజంతో పాటు మైస్ టూరిజం అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తూపిలిపాళెం బీచ్ రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్‌కు 20ఎకరాల భూసేకరణ చేశాం. తలకోన, కైలాసకోన, మూలకోన, చంద్రగిరికోట తదితర ప్రాంతాలను గుర్తించి కారవాన్ టూరిజం ప్రమోషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. కల్యాణిడ్యాం వద్ద 3 ఎకరాల భూమిని గుర్తించి పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నాం. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం కావడంతో పేదలు కడుపునిండా అన్నంతింటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 900 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి' అని కలెక్టర్ వెంకటేశ్వర్ వివరించారు. ఈ వేడుకల్లో తిరుపతి, చంద్రగిరి, నగరి,సత్యవేడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భానుప్రకాశ్, కోనేటి ఆదిమూలం, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ శుభం బన్సల్, కమిషనర్ మౌర్య, సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఆర్వో నరసింహులు, ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాష్‌రెడ్డి, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు జిల్లా ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.





ఎగిరిన మువ్వన్నెల జెండా

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం ఉదయం కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఓపెన్ టాప్ జీపులో ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి గౌరవవందనం స్వీకరించారు. వివిధ శాఖల శకటాలను ప్రదర్శించారు. వీటిలో డీఆర్‌డీఏకి ప్రథమ, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్‌కు ద్వితీయ, వ్యవసాయశాఖ శకటానికి తృతీయ, పోలీసు శాఖకు స్పెషల్ బహుమతి లభించింది. విధి నిర్వహణలోఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులు.. 479 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతంచేయడంలో కీలకపాత్ర వహించిన అధికారులకూ ప్రశంసా పత్రాలను ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు అలరించాయి. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అంతటా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.






గౌరవ వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

షార్‌లో గణతంత్ర వేడుకలు

సూళ్లూరుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శ్రీహరికోటలోని భారత అంతరిక్ష కేంద్రం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లో ఆదివారం 76వ గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో సీఐఎస్ఎఫ్ దళాలు, ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు ఆయన అవార్డులను అందజేశారు. శత్రువుల మన పై దాడులకు పాల్పడినప్పుడు ఎలా ఎదుర్కోవాలనేది సీఐఎస్ఎఫ్ బలగాలు చేపట్టిన విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులరెడ్డి, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంజిత్ కుమార్, షార్ ఎంఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ గోపికృష్ణ, షార్ అధికారులు ఉన్నారు.





మరి.. ఫిర్యాదు చేసిందెవరు?


- పుత్తూరు పోలీసులపై టీడీపీ నేతల పేరిట లేఖ
- విచారణకు ఆదేశించిన ఎస్పీ
- తాము ఫిర్యాదు చేయలేదంటున్న నాయకులు

పుత్తూరు అర్బన్, జనవరి26(ఆంధ్రజ్యోతి): పుత్తూరు పోలీసులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ టీడీపీ నేతల పేరిట ఎస్పీకి ఫిర్యాదు అందింది. విచారణకు వెళ్లిన ఎస్బీ సిబ్బంది సదరు నేతలు తాము ఫిర్యాదు చేయలేదని చెబుతున్నారు. మరి ఫిర్యాదు చేసిందెవరనే కోణంలో ఆరా తీస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. పుత్తూరు పోలీసులపై టీడీపీకి చెందిన కొందరు నేతలు, మున్సిపల్ ప్రజాప్రతినిధి ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మద్యం షాపు నుంచి నెలకు రూ.25 వేలు డిమాండ్ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. పర్మిట్ రూమ్‌లు, బెల్టు షాపులు కొనసాగుతున్నాయని తెలిపారు. బియ్యం అక్రమ రవాణాలో చేతివాటం చూపారని ఆరోపించారు. గతేడాది నవంబరులో నగరికి చెందిన బియ్యం స్మగ్లర్‌పై పెట్టిన కేసులో పురోగతి లేకపోవడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో పేర్లున్న నాయకులను విచారించి వాస్తవాలను తెలియజేయాలని స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ఎస్పీ ఆదేశించినట్లు తెలిసింది. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది సదరు నేతల వద్దకు వెళ్లి విచారించగా, తాము ఫిర్యాదు చేయలేదని, తమ పేరిట ఎవరైనా చేసుండొచ్చని చెప్పారట. మద్యం లైసెన్సుదారులను విచారించినా సమాధానం రాలేదు. మరి.. ఎస్పీకి ఫిర్యాదు చేసిందెవరని ఆరా తీసే పనిలో పడ్డారు. ఒకవేళ... ఫిర్యాదు చేసిన నేతలు.. ఆ విషయం చెప్పడానికి వెనకాడుతున్నారా అన్న ప్రచారమూ ఉంది.

31న టీటీడీ బోర్డు సమావేశం

తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం ఈనెల 31న జరుగనుంది. తిరుమల అన్నమయ్య భవనంలో చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో రథసప్తమి ఏర్పాట్లపై చర్చించనున్నారు. వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో రథసప్తమి వేడుకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించనున్నారు. ప్రత్యేక, వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దుతో పాటు మరికొన్ని అంశాలపైనా చర్చించనున్నారు.




టీటీడీ ఏడీ భవనం వద్ద వేడుకలకు హాజరయ్యే అతిథులకు గుర్రంపై నుంచి క్యాడెట్ల స్వాగతం.. తిరుపతి పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు, ఏఆర్ దళాలు.. పోలీసు జాగిలం విన్యాసం.. షార్ (శ్రీహరికోట)లో సీఐఎస్ఎఫ్ బలగాల విన్యాసాలు - తిరుపతిలో మూకాభినయం ప్రదర్శన

టీటీడీ ఏడీ భవనం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేశారు.


టీటీడీ ఈవో శ్యామలరావు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ


చీఫ్ ఇంజనీరు సత్యనారాయణ | పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు రవి | రవాణా, ఐటీ జీఎం శేషారెడ్డి | తిరుపతి ఎస్ఈ మనోహరం | అమ్మవారి ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ | ఆర్-1 డిప్యూటీ ఈవో బి.భాస్కర్ | బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ఎ.ప్రశాంతి


దాససాహిత్య ప్రాజెక్టు.. ఆనందతీర్థ చార్యులు | తిరుపతి ఈఈ నరసింహమూర్తి | తిరుమల ఈఈ వేణుగోపాల్ | తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జయరాం నాయక్ | డివిజనల్ ఇంజనీరు చంద్రశేఖర్ | అకౌంట్స్ చెకింగ్ స్క్వాడ్ ఆఫీసరు శ్రీలక్ష్మీదేవి | తిరుపతి ఏవీఎస్వో కళావతి | అమ్మవారి ఆలయ ఏవీఎస్వో సతీష్ | తిరుమల ఈఈ రామకోటేశ్వర రావు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగరాజు | ఈఈ నీరజ


సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎస్ఎం వేణుగోపాల్ | శ్రీనివాసమంగాపురం ఆలయ ఏఈవో గోపినాథ్ | తిరుపతి ఏఈవో రవి | శ్రీవారి ఆలయ ఏఈవో దొరస్వామి | ఆయుర్వేదిక్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుశీల | అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కరరావు | ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణ | ఎస్వీబీసీ సీనియర్ మేనేజర్ బ్రాడ్ కాస్టింగ్ కళాధర్ | సీనియర్ ఏవీ రిపోర్టరు టి.పురుషోత్తంనాయుడు | ప్రొడక్షన్ మేనేజర్ ఎం.ఉమాసంజయ్ | ఎస్వీబీసీ సోషల్ మీడియా మేనేజరు రామలక్ష్మి


తిరుపతి జేఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ తారకరామ్ | నటరాజ | సీపీఎస్వోఆఫీస్ సూపరింటెండెంట్ పద్మావతి రామమూర్తి | వెల్ఫేర్ ఆఫీస్ సూపరింటెండెంట్ కవిత | అన్నదానం క్యాంటీన్ సూపర్‌వైజర్ హేమభూషణం | డోనార్ సెల్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్ రెడ్డి | ఒంటిమిట్ట అర్చకుడు రాఘవాచార్యులు | తిరుచానూరు అర్చకుడు శ్రీనివాసాచార్యులు | తిరుచానూరు సీనియర్ పోటు కార్మికుడు శ్రీనివాసన్ | శ్రీవారి ఆలయ అర్చకుడు గోవిందాచార్యులు | సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ భరత్


తిరుపతి పరేడ్ మైదానంలో..


ట్రాన్స్‌పోర్టు డీఐ జానకిరామరెడ్డి | కల్యాణకట్ట డిప్యూటీ ఈవో వెంకటయ్య | సీపీఆర్వో ఆఫీస్, ఇంద్రజ | డాక్టర్ రవిశంకర్‌కుమార్ | అమ్మవారి ఆలయ వాహన ఇన్‌స్పెక్టర్ సుభాస్కర్‌నాయుడు


కలెక్టర్‌కు పోలీసు జాగిలం సెల్యూట్


వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు


జాతీయ పతాకానికి కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధుల సెల్యూట్

'కసిరెడ్డి'కి నేతల నివాళి



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి): ఇండో-పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి కసిరెడ్డి బల రామ్ రెడ్డి విగ్రహానికి ఆదివారం పలువురు నివాళులర్పించారు. 'కసిరెడ్డి ఖలేజా' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురిత మైన కథనంతో విద్యార్థులు విగ్రహం చూసేందుకు ఆసక్తి చూపించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, పత్తిపాటి వివేక్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆర్కే నాయుడు, తోట వాసు, రంజిత్, చిన్న, గంగాధర్ తదితర విద్యార్థి సంఘ నాయకులు పూలమాల వేసి కసిరెడ్డి సేవలను కొనియాడారు.

రూఫ్‌టాప్ సోలార్‌కు ప్రాధాన్యం

● గణతంత్ర దిన వేడుకల్లో సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్) జనవరి 26 : సదరన్ డిస్కం పరిధిలోని 8 జిల్లాల్లో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తగిన ప్రాధాన్యం ఇస్తామని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు పేర్కొన్నారు. తిరుపతిలోని సదరన్ డిస్కం కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే డిస్కం పరిధిలో 2,049 సర్వీసులకు సంబంధించి పనులు పూర్తయ్యాయని, తద్వారా 7,454 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో ప్రయోగాత్మకంగా 25 మంది వినియోగదారులకు సోలార్ సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. తిరుపతి సర్కిల్‌లో విద్యుత్ చౌర్యం నియంత్రించే డీపీఈ విభాగం ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వై.లక్ష్మీనరసయ్య, పి.అయూబ్‌ఖాన్, సీజీఎంలు రమణాదేవి, వరకుమార్, ధర్మజ్ఞాని, జానకీరామ్, కె.ఆదిశేషయ్య, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్‌నాయుడు, సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, సంస్థ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ, జీఎంలు ఎం.కృష్ణారెడ్డి, పి.మురళి, మురళీకుమార్, ఈఈలు, డీఈఈలు, ఏఈలు, ఏఏవోలు, పాల్గొన్నారు.


జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఎండీ సంతోషరావు



తిరుమల విజన్ అమలుకు చర్యలు

●గణతంత్ర వేడుకలో టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడి

తిరుమల, జనవరి26(ఆంధ్రజ్యోతి): తిరుమల విజన్-2047 రూపకల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులకు పలు సూచనలు చేశారని టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సీఎం సూచనల మేరకు అలిపిరిలో బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, లింక్‌రోడ్డుల నిర్మాణం, సబ్‌వేలతోపాటు రామ్‌భగీచా, బాలాజీ బస్టాండ్, పాత సత్రాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలను ఆయన వివరించారు. రథసప్తమిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాకుంభమేళాలో నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. అత్యాధునిక యంత్రాలతో అన్నప్రసాదాలు తయారు చేసేందుకు టీవీఎస్ మోటార్ సంస్థతో ఎంఓయూ చేసుకున్నట్టు చెప్పారు. లడ్డూ, అన్నప్రసాదాల తయారీకి వినియోగించే నాణ్యమైన ముడిసరుకుల ఎంపికలో సూచనలు చేసేందుకు రిలయన్స్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

తొలుత పెరేడ్ మైదానంలో టీటీడీ ఈవో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది కవాతు ఆకట్టుకుంది. వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేశారు. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, డీఎల్వో వరప్రసాదరావు, సీఈ సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీపీఆర్వో రవి, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖ


కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అడ్మిన్ ఏఎస్పీ వెంకట్రావు


ఏఎస్పీ (శాంతిభద్రతలు) రవిమనోహరాచారి | ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసులు | డీఎస్పీ శ్రీలత | నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు | సైబర్ సెల్ సీఐ వినోద్‌కుమార్ | శ్రీకాళహస్తి టూటౌన్ సీఐ గోపి | వాకాడు సీఐ హుస్సేన్ బాషా | భాకరాపేట సీఐ ఇమ్రాన్ | పుత్తూరు సీఐ కె.సురేంద్ర | సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ


తిరుపతి ఈస్ట్ సీఐ రామకృష్ణ | గంజాయి టాస్క్‌ఫోర్సు సీఐ సుబ్బరాయుడు | వెల్ఫేర్ ఆర్ఐ రమణారెడ్డి | మహిళా స్టేషన్ ఎస్ఐ గిరిజ | ట్రాఫిక్ ఎస్ఐ విజయలక్ష్మి | స్పెషల్ బ్రాంచి హెచ్‌సీ తమిళ ఎనియాన్ | ఎస్పీ గన్‌మ్యాన్ మస్తాన్ | ఎస్పీ సీసీ లక్ష్మీనారాయణ | ఏఎస్పీ సీసీ రాజేష్ | తిరుపతి ఈస్ట్ కానిస్టేబుల్ పురుషోత్తం నాయుడు | అలిపిరి కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం

● ప్రతిభకు పురస్కారాలు



కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుంకుటున్న జేసీ శుభం బన్సల్


డీఆర్వో నరసింహులు | తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ | శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి


స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేందర్‌రెడ్డి | జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు | ఏపీఐఐసీ జోనల్ మేనేజరు చంద్రశేఖర్


ఏపీఎంఐపీ పీడీ సతీష్ | సూళ్ళూరుపేట ఆర్డీవో కిరణ్మయి | జిల్లా సహకార అధికారి లక్ష్మి


డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ | జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దశరథరామిరెడ్డి | జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు విశ్వనాథరెడ్డి


జిల్లా మైన్స్ అధికారి బాలాజీనాయక్ | జిల్లా రిజిస్టర్ శ్రీరామ్‌కుమార్ | జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం


జిల్లా టూరిజం అధికారి జనార్దన్‌రెడ్డి | సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య | ఏపీటీడీసీ ఆర్ఎం రమణ ప్రసాద్


సమాచారశాఖ జిల్లా అధికారి బాలకొండయ్య | తుడా ఈఈ రవీంద్ర | డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు


సదరన్ డిస్కం తిరుపతి ఎస్ఈ సురేంద్రనాయుడు | సర్వే, ల్యాండ్స్‌రికార్డ్సు ఏడీ అరుణ్‌కుమార్ | కలెక్టరేట్ ఏవో భారతి


ప్రొటోకాల్ తహసీల్దారు కుప్పయ్య | జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ | పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్


జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు | జీఎస్ఎస్, టీజీపీ ఎస్ఈ మల్లికార్జునరెడ్డి | తిరుపతి కమిషనర్ మౌర్య

విద్యావికాస కేంద్రం ప్రారంభం



కోట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గోవిందపల్లిపాళెం మత్స్యకార గ్రామంలో ఆదివారం శ్రీభారత్ ట్రస్టు సంస్థ ఆధ్వర్యంలో విద్యావికాస కేంద్రం ప్రారంభమైంది. ఆ సంస్థ చైర్మన్ కొమారి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు ఇక్కడ మత్స్యకార గ్రామ కాపుల పర్యవేక్షణలో ఈ కేంద్రం ఏర్పాటైంది. ఈ విద్యా వికాస కేంద్రం ద్వారా చదువుతున్న పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించి పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తామని చైర్మన్ కోటేశ్వరరావు తెలియజేశారు. ఎవరైనా పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితుల్లో ఇంటి వద్దకే వెళ్లి విద్యాబోధన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంక్షేమ సంఘం నాయకులు చిన్న వెంకటేశ్వర్లు, వెంకటరమణయ్య, కాపులు మస్తానయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, గోపాలయ్య, టీచర్ సురేఖ పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు


గూడలి పంచాయతీ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న పాలకులు, సచివాలయ ఉద్యోగులు

కోట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గురుకులాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దారు కటారి జయజయ రావు, ఎంపీడీవో వేణు, ఎంఈవో దారా మస్తానయ్య, ఎస్ఐ పవన్‌కుమార్ వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, గూడలి సచివాలయంలో సర్పంచ్ ఆదెమ్మ, ఉప సర్పంచ్ పల్లెమల్లు విజయసారథిరెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జీవన్, రఘునాథరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

అవార్డు అందుకోవడంతో బాధ్యత మరింత పెరిగింది


సబ్‌కలెక్టరు రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే సునీల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తహసీల్దార్ శ్రీనివాసులు

డక్కిలి, జనవరి 26) (ఆంధ్రజ్యోతి) : తహసీల్దార్ శ్రీనివాసులు ఉత్తమ తహసీల్దార్ అవార్డును ఆదివారం గూడూరు సబ్‌కలెక్టరు రాఘవేంద్ర మీనా చేతుల మీదుగా అందుకొన్నారు. డక్కిలిలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అనంతరం గూడూరుకు వెళ్లి అక్కడి వేడుకల్లో ఈ అవార్డును అందుకొన్నారు. ఇంకా డక్కిలి ఆర్ఐ ప్రియాంక, ఆల్తూరుడు వీఆర్వో నరేష్, సర్వేయర్ సురేష్ తదితరులు ఉత్తమ అవార్డులను అందుకొన్నారు. కాగా ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శివశంకర్, వైద్యాధికారి బిందు ప్రియ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈవో జగదీష్ బాబు వారివారి కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

అభివృద్ధికి చిరునామా చంద్రబాబు

- రూ.6.25 కోట్ల రోడ్లకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే విజయశ్రీ


రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, నెలవల, విజయభాస్కర్‌రెడ్డి

నాయుడుపేట టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధికి చిరునామా చంద్రబాబు అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మండలంలోని విన్నమాల జాతీయ రహదారి నుంచి కమ్మవారిపాళెం వరకు రూ.4.30 కోట్లతో నిర్మిస్తున్న బీటీరోడ్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే విజయశ్రీ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కమ్మవారిపాళెం గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు సీఎం, చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపి కలెక్టర్ ద్వారా నిధులను మంజూరు చేయించుకున్నామన్నారు. అనంతరం మండలంలోని చిగురుపాడు గ్రామానికి మంజూరైన రూ.1.95 కోట్లతో బీటీరోడ్డు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో మిగతా గ్రామాలకు కూడా త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పార్థసారధి, లక్ష్మయ్య, నాగేంద్రరెడ్డి, రమేష్‌నాయుడు, రాజ, దార్ల రాజేంద్ర, సుబ్బారావు, నారాయణ, రవి, సుజాతమ్మ తదితరులు ఉన్నారు.

ఊరూరా జాతీయ జెండాకు గౌరవ వందనం


జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరులో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దారు శ్రీనివాసులు

చిల్లకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు గిద్దలూరు రమణయ్య, శ్రీనివాసులు, బాలాజీ, సర్వేయర్ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు. ● ఎస్ఐ సురేష్‌బాబు, ఎంపీడీవో గోపి, ఎంఈవో రఫూఫ్, ఎంపీపీ వెంకటరమణమ్మ తదితరులు జాతీయజెండాను ఆవిష్కరించారు.

వెంకటగిరి: వెంకటగిరిలోని మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం చేశారు. ప్రిన్సిపాల్ తులసిజ్యోతి, సీఐ వీవీరమణ, పాల్గొన్నారు.

బాలాయపల్లి: తహసీల్దార్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో వినీల్‌కుమార్, వైద్యాధికారి ప్రమీల, ఎస్ఐ గోపీనాథ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మస్తాన్‌నాయుడు పాల్గొన్నారు.

ఓజిలి: తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఐ స్వప్న జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ అరుణమ్మ, ఎంఈవో- 2 చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



గూడూరు అర్బన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో ఆదివారం సింహపురిరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గున్న సేవా ట్రస్ట్ సహకారంతో పేదలకు నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సనత్‌కుమార్‌రెడ్డి, దశరథ రామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర సంబరాలు


జెండా వందనం చేస్తున్న కమాండెంట్ ప్రకాష్

వెంకటగిరిటౌన్, జనవరి 26(ఆంధజ్యోతి): మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు బెటాలియన్ కమాండెంట్ అరుణ్ బోస్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు చేసి జెండా వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, తహసీల్దార్ రాంబాబు, మున్సిపల కార్యాలయం వద ఇన్‌చార్జి కమిషనర్ శ్రీధర్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఏవీ రమణ, ఎస్ఐ సుబ్బారావు అన్ని సచివాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వెమలపాళెంలోని జాతిపిత విగ్రహం వద్ద గుమ్మళ్లపు డిల్లీబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.

ఉచితంగా పంపాల్సిందే..!

సినిమా హాలు వద్ద ఓ కానిస్టేబుల్ ఒత్తిడి

సూళ్లూరుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని వి ఎపిక్ సినిమాహాలు వద్ద ఐడి పార్టీకి చెందిన ఓ కానిస్టేబుల్ టికెట్ లేకుండా ఉచితంగా పంపాలని హడావిడి చేసినట్లు తెలిసింది. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఐడీ పార్టీలో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ శనివారం రాత్రి సెకండ్ షో సమయంలో హాలు వద్దకు వెళ్లి ఉచితంగా పంపాలని సిబ్బందితో వాదనకు దిగారు. ఆన్‌లైన్‌లో టికెట్‌లు బుక్ అయిపోయాయని చెప్పినా పోలీసుని అంటూ దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సినిమా హాలు మేనేజర్ సర్కిల్ కార్యాలయ అధికారికి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

రెపరెపలాడిన మువ్వన్నెలు


తహసిల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు

చిట్టమూరు, జనవరి26(ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం చిట్టమూరు మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్య, పంచాయతీ కార్యదర్శులు వారివారి కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ నిరంజన్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు వెంకటయ్య, ఎంఈవో బీవీ.కృష్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు పకీరయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగంతో సుపరిపాలన


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఫజులుల్లా, చైర్ పర్సన్ దీపిక

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగ అంశాలతో అన్నివర్గాల వారికి సమన్యాయంతో సమర్థవంతమైన సుపరిపాలన అందిస్తున్న ఘనత భారతదేశానికే దక్కుతుందని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా అన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు రాజేంద్ర, సీఐ బాబి, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి జెండాను ఎగురవేశారు.

మురిసిన మువ్వన్నెల జెండా

సూళ్లూరుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం వాడవాడలా త్రివర్ణపతాకం సగర్వంగా రెపరెపలాడింది. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో ఈ.కిరణ్మయి జెండా ఎగురువేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విచ్చేసి విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జూనియర్ సివిల్ జడ్జికోర్టులో అదనపు న్యాయమూర్తి ఎస్.అనూష, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చిన్నయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఎంపీడీవో ప్రమీలారాణి జెండాను ఎగురవేశారు.

వాకాడు: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామయ్య, డీటీ సందీప్, ఆర్ఐ అఖిల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో అన్నపూర్ణరావు, ఏవో శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ ఉమామహేశ్వర్‌రావులు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ప్రసాద్, సిబ్బంది రమణయ్య, ఎస్ఎఎల్‌సీ పాఠశాలలో హెచ్ఎం ప్రవీణ్‌కుమార్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రామాంజనేయులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగబాబు, జెండాను ఆవిష్కరించారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం


జాతీయపతాకానికి గౌరవవందనం చేస్తున్న సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, ఎమ్మెల్యే సునీల్‌కుమార్, డీఎస్పీ గీతాకుమారి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం

గూడూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మహనీయులు అడుగుజాడల్లో నడుద్దామని సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా అన్నారు. ఆదివారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సబ్‌కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు డివిజన్ ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. మనదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాం గాన్ని రచించి సమాజంలో సమానత్వాన్ని చాటిన అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాను భావులను యువత ఆదర్శంగా తీసుకోవాల న్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డివిజన్ పరిధిలోని పలు శాఖల అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ఉత్తమ సేవా అవార్డులను అందజేశారు. విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో సనత్‌కుమార్, ఎంఈవో కాంచన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ● స్థానిక కోర్టు ఆవరణంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, వసంతకుమార్, అరవ పార్వతయ్య, మధు, ప్రసాద్, కోటి, న్యాయవాదులు పాల్గొన్నారు. ● స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో మెహబూబ్‌బాషా, మోహన్, భాస్కరరావు, పురుషోత్తమరావులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ● దర్గా ఆవరణంలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో రియాజ్ అహ్మద్, మగ్దూం, అబ్దుల్‌రహీం తదితరులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ● పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ


కార్యక్రమంలో పేర్నాటి వెంకటేశ్వర్లు, మునగాల కృష్ణారావు, ప్రమీల, హెచ్ సుబ్రహ్మణ్యం, బట్టా సుబ్రహ్మణ్యం, రజనీ, వరకుమార్ ఉన్నారు.

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నాయుడుపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న 45 మంది పారిశుధ్య కార్మికులకు స్నేహ డెవలప్‌మెంట్ రూరల్ పీపుల్స్ సొసైటీ ప్రతినిధి బాలభాస్కర్ దుస్తులను, దుప్పట్లను అందజేశారు. ఆదివారం ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు క్విజ్, ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ

బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం ఆనందదాయకం


కేక్ కట్‌చేస్తున్న కృష్ణారెడ్డి, ప్రకాష్‌నాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడంతో ఆయనకు సముచిత స్థానం లభించినట్లయిందని ఎన్‌బీకే ఫ్యాన్ డివిజన్ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి అన్నారు. నాయుడుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆదివారం బాణసంచా పేల్చారు. కేక్‌కట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రి చైర్మన్‌గా ప్రజలకు ఎనలేని సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రకాష్‌నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, బంగారుబాబు, సులేమాన్, సిరాజ్, చరణ్, రహమాన్, ఖలీల్, లక్ష్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.

పీఆర్‌క్లబ్ సేవలు అభినందనీయం: పాశిం



ప్రతిభా పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పెల్లేటి రామిరెడ్డిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయ మని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ముత్యాలపేటలోని పీఆర్‌క్లబ్ 130వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఏడాదీ క్రీడాపోటీలను నిర్వహించడం, పేదలకు ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం వంటి సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పీఆర్‌క్లబ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. అనంతరం పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన క్లబ్ సభ్యులకు బహుమతులను, విద్యార్థులకు ఉపకారవేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కోశాధికారి పేటేటి శ్రీనివాస రావు, శ్రీకంటి రామమోహన్‌రావు, కోడూరు మీరారెడ్డి, చదలవాడ హరిప్రసాద్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, క్లబ్ కమిటీ సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆహారపొట్లాల పంపిణీ

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : తడ మండలంలోని తడకండ్రిగకు చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నెల్లూరు నాగరాజు ఆదివారం పేదలకు ఆహారపొట్లాలను అందజేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, ముఖ్య కూడలి ప్రాంతాలు, ఆలయాల వద్ద ఉన్న పేదలకు ఆహారపొట్లాలను, నీళ్లబాటిళ్లను అందజేశారు. తడకు చెందిన కాపులూరు కృష్ణ-సాయిలక్ష్మిప్రియ సహకారంతో అందజేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

తడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు శరత్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, ఎంపీడీవో విజయకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కొండపనాయుడు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మల్లికార్జున్‌రావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అక్కంపేట వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు తేజారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

విద్యా సామగ్రి పంపిణీ

పెళ్లకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పునబాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించారు. ఆదివారం టీడీపీ, జనసేన పార్టీకి చెందిన యువత తాళ్ల రెడ్డిశ్రీనివాస్, సుమన్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లేబూరు మునిచంద్రయ్య, పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, ప్యాడ్‌లు, గ్రాండ్ డిక్షనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేలూరు హరినాయుడు, తాళ్ల యుగంధర్‌గౌడ్, పునబాక పోలయ్య, బెన్నీ, కుమార్‌గాంధీ, కొండయ్య పాల్గొన్నారు.

చెట్ల నరికివేత

కోట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : కోట మండలం వెంకన్నపాళెం పంచాయతీలోని వీరా రెడ్డిసత్రం వద్ద ఆదివారం నీడనిచ్చే ఒక వటవృక్షాన్ని ఆదివారం నేలకూల్చారు. కోట, వాకాడు మార్గంలో ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఈ రావిచెట్లు 20 ఏళ్ల నుంచి ఉన్నాయి. ఇటీవల కొంతమంది వ్యాపారులు వీటిని నరికేస్తున్నారు. అధికారులు స్పందించి చెట్లను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


నాయుడుపేటలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి అనూష, దొరవారిసత్రంలో ఎస్ఐ అజయ్‌కుమార్, సిబ్బంది


పెళ్లకూరులో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలోని విద్యార్థులు

పెళ్లకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఎస్ఐ నాగరాజు, ఎంఈవో శంకరయ్య తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాలచ్చూరు జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ యువరాజు, ప్రధానోపాధ్యాయులు ముత్తు, రవి, పంచాయతీ కార్యదర్శి సమ్మన శ్రీహరి, నాయకులు అక్కురపల్లి గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, కాటంరెడ్డి మల్లికార్జునరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కలిచేటి నరసింహులు, గోగుతోటి మురళి, పెంచలయ్య పాల్గొన్నారు.

దొరవారిసత్రం: తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అజయ్‌కుమార్ సిబ్బందితో కలసి జెండా వందనం చేశారు. స్థానిక బీసీ గురుకులంలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య జెండాను ఎగురవేశారు. నేలపట్టు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో ఎఫ్ఆర్‌వో సౌజన్య జెండాను ఆవిష్కరణ చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, సచివాలయాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

నాయుడుపేట టౌన్: నాయుడుపేటలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి అనూష జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో అర్బన్ సీఐ బాబి జాతీయ జెండాను ఎగురవేశారు. న్యాయవాదులు పార్థసారధిరెడ్డి, సోమశేఖర్, పసల గంగాప్రసాద్, చెంచుకృష్ణయ్య, కిషోర్, దశయ్య, చెంగయ్య, రఫీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉత్తమసేవకులకు అవార్డుల ప్రదానం

ఓజిలి/ నాయుడుపేట/ తడ/ పెళ్లకూరు/ సూళ్లూరుపేట జనవరి 26(ఆంధ్రజ్యోతి) : ఉత్తమసేవలు అందించిన అధికారులకు, పలువురు ఉద్యోగులకు అవార్డులు ప్రశంసా పత్రాలు అందించారు. తిరుపతిలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్ వారికి అవార్డులు అందించారు. ఓజిలి వెలుగు ఏపీఎం పద్మలను ఉత్తసేవా అవార్డులను అందుకున్నారు. అలాగే నాయుడుపేట సర్వేయర్ చరణ్, నాయుడుపేట పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కొండూరు రామమోహన్‌రాజులు ఉత్తమసేవా పురస్కారాలను అందుకున్నారు. అలాగే తడ ఎంపీడీవో విజయకుమార్, ఎంఈవో మల్లికార్జున్ రావు, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రసంశాపత్రాలను అందుకున్నారు. అదేవిధంగా పెళ్లకూరు ఎంపీడీవో ప్రమీలారాణి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే వీరితో పాటు పలువురు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని పలువురు అభినందించారు.


కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, తహశీల్దార్ నరసింహారావు, పాములమిట్ట పాఠశాల హెచ్ఎం ఉస్మాన్‌బాషా, నాయుడు పేట తహసీల్దారు రాజేంద్ర, డీటీ గోపీనాథ్‌రెడ్డి, ఓజిలి ఎస్ఐ స్వప్న, కోట తహసీల్దారు కటారి జయజయరావు


కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సూళ్లూరుపేట పారిశుధ్య కార్మికులు కార్మికురాలు కె.నాగమ్మ, వీపీఏ తుమ్మ ఈశ్వర్, ఎంఈవో శ్రీనివాసుల రెడ్డి, గృహ నిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణ ఎంఈవో శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ బ్రహ్మనాయుడు